ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 26 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 189 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో రెండ్రోజులు భారీ వర్షాలు



## ప్రమాణాలు లేని కాలేజీల

# మూసివేతకు వెనకాడం

-స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు
-నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం
-గంజాయికి బానిసలుగా..పెడ్లర్స్‌గా మారుతున్న యువత
-ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి
-బీఎఫ్‌ఎస్‌ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా






## పూర్తిస్థాయికి సాగర్

# జలాశయం

పర్యాటకులతో నిత్యం సందడి
ఆయకట్టు రైతుల్లో ఆనందం



**నాగార్జున సాగర్,సెప్టెంబర్25 (అక్షరం న్యూస్):**
నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేం దుకు పర్యాటకులు పోటెత్తు తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ

## త్వరగా ఉమ్మడి పాలమూరు

# ప్రాజెక్టులు పూర్తి

రానున్న నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు
పాలమూరు ప్రాజెక్టులను పరిశీలించిన మంత్రులు



**మహబూబ్‌నగర్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
'పాలమూరు-రంగారెడ్డి' తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పర్యటించారు. కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను కూడా

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

# పునరుద్ధరించాల్సిందే

**లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం తప్పదు -లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ**

**జమ్మూ,సెప్టెంబర్25:**
ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా




## ఉక్కిరిబిక్కిరి చేస్తున్న

# ఉల్లిధరలు

రోజురోజుకూ పెరుగుతోన్న ధరలు



**హైదరాబాద్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరుగుతోంది. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. వందరూపాయలకు చేరుకుంటుందని వ్యాపారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. దీంతో కొనుగోళ్లు పెంచుకుంటున్నారు. ఇది నిజమన్నట్లుగా గత నాలుగైదు రోజులుగా కిలోకు ఐదు రూపాయల చొప్పున పెరుగుతోంది. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా 40 నుంచి 65-70కి చేరుకుంది. మార్కెట్‌లోకి వస్తున్న కొద్దిపాటి ఉల్లి ఆయా రాష్ట్రాల అవసరాలకే సరిపోతుండగా మిగతా వాటి కోసం దక్షిణాది రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఫలితంగా

## తిరుపతి లడ్డూ కల్తీ వెనక బిజెపి కుట్ర

మతపరమైన రాజకీయ క్రీడ మొదలయ్యింది
చంద్రబాబుతో ఆటలాడిస్తున్న బిజెపి
మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన కామెంట్స్

**హైదరాబాద్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై ప్రజలంతా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి అందుకు భిన్నంగా స్పందించారు. తిరుమల లడ్డు వివాదం వెనక బీజేపీ కుట్ర ఉందంటూ అనుమానం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డు కల్తీ అయిందన్న వివాదంలో వాస్తవాలు ఏమిటి, జరిగింది ఏంటి అన్న విషయాలు మాత్రమే చర్చిస్తే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉంటాయన్నారు. ఇక్కడ జరిగిన అంశాలకంటే రాజకీయ లబ్ది, మతపరమైన అంశాల చర్చ ఎక్కువగా జరిగి వాస్తవాలు



## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కొనసాగిన విచారణ

ఆర్థిక అవకతవకలకు ఎవరు బాధ్యులని ప్రశ్నలు

**హైదరాబాద్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్తోమత, క్రమశిక్షణ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అధికారులను ప్రశ్నించింది. కమిషన్ ముందు



## దసరా నాటికి ఇందిరమ్మ

# కమిటీలు ఏర్పాటు

-లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
-కేంద్రం ఇచ్చే ఆవాస్ యోజన ఇళ్లు పొందాలి
-రాజీవ్‌స్వగృహ ఇళ్లను వెంటనే వేలం వేయండి
-గృహనిర్మాణంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్దిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణశాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని

## ప్రమాణాలు లేని కాలేజీల

# మూసివేతకు వెనకాడం

రాణించలేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహీంద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చొని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను
మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కిరిబిక్కిరి చేస్తున్న

# ఉల్లిధరలు

డిమాండ్ పెరగడంతో ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయి. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 33కి చేరింది. మరోవైపు కర్నూలు జిల్లాలో సైతం మార్కెట్‌లోకి ఉల్లి అంతగా రావడం లేదు. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరగకపోవడంతో తెలంగాణకు అవసరమైన సరఫరా లేక ధర పెరుగుతోంది. హైదరాబాద్ బహిరంగ మార్కెట్‌లో కిలో ఉల్లి రూ. 50 మేర ఉండగా ప్రస్తుతం రూ. 65 నుంచి రూ 75కి చేరింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెటింగ్ వర్గాలు అంటున్నాయి. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతోంది. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 మేర పెరిగింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 70 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది
మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. దీంతో అక్కడ దిగుబడులు పూర్తిగా తగ్గాయి. ఇటీవలి వరదల కారణంగా ఉల్లి ధరలు పెరగుతాయన్న సంకేతాల నేపథ్యంలో కేంద్రం ఇప్పటికే 50 వేల టన్నుల ఉల్లిని నాఫెడ్ ద్వారా సేకరించి నిల్వ చేసింది. వచ్చే నెలలో ఉల్లి ధరలు మరింత పెరిగిన పక్షంలో నిల్వచేసిన ఉల్లిని మార్కెట్‌లోకి అందుబాటు లోకి తెచ్చి ధరను నియంత్రిస్తామని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ, వినియోగదారులశాఖ మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచకుండా చూడటం, వారిపై నియంత్రణ చర్యలు చేపడితేనే ఉల్లి ధరలకు కళ్లెంపడే అవకాశం ఉంది. లేదంటే ముందు వంటింట్లో ఉల్లి ఘాటు తప్పేలా లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీనిని అధిగమించేందుకు బఫర్ స్టాక్ విడుదల చేసి, నల్లబజారుపై దాడులు చేయాలని సూచిస్తున్నారు.

## దసరా నాటికి ఇందిరమ్మ

# కమిటీలు ఏర్పాటు

ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా... అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్దిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# తిరుపతి లడ్డూ కల్తీ వెనక బిజెపి కుట్ర

మరుగున పడి పోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను వెంటనే బయటపెట్టి తిరిగి కల్తీలేని లడ్డులను భక్తులకు అందించి అలాంటి దోషాలు తిరిగి జగరకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని భక్తులకు భరోసా కల్పించాలని సూచించారు. కానీ అలా కాకుండా చంద్రబాబు దీన్ని రాజకీయం చేయడం, మత ప్రస్తావన తేవడం, జగన్ పేరు ప్రస్తావన చేయటంతో వ్యక్తిగతంగా తనకు కొన్ని అనుమానాలు వస్తున్నాయని.. బీజేపీ ఏమైనా చంద్రబాబుతో మతపరమైన రాజకీయాలకు తెరతీస్తుందా అనేది తన అనుమానం అంటూ బయటపెట్టారు. ఎందుకంటే బీజేపీ ఎజెండానే ఎప్పుడు ప్రజా సమస్యల చుట్టూ కాకుండా మతపరమైన అంశాల చుట్టూనే ఉంటుంది. ఎమోషనల్‌గా ప్రజలను రెచ్చగొట్టి రాజకీయం చేయడమే బీజేపీ ఎజెండా. పరిస్థితులు చూస్తే ఏపీలో బీజేపీ ఆట మొదలుపెట్టినట్టు అనిపిస్తోందని అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజకీయాల్లో జగన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించడాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా అంతా తప్పుపట్టామని.. ఒక విజన్ ఉన్న నాయకుడిగా ఆయన్ని గౌరవిస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఆయన భాగస్వామ్యం చాలా గొప్పది అని కొనియాడారు. జగన్ విజన్‌పై క్లారిటీ లేదు కానీ చంద్రబాబుకు విజనరీ అనే పేరు ఉందని చెప్పుకొచ్చారు. చంద్రబాబు వయస్సును కూడా చూడకుండా కొంతమంది వైసీపీ మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైంది కాదన్నారు. అత్యంత సీనియర్ నేతల్లో ఒకరైన చంద్రబాబును కాపాడుకోవడం, గౌరవించుకోవడం అవసరమని గతంలోనే చెప్పానన్నారు. ముఖ్యమంత్రుల నిర్ణయాల్లో తప్పులు వెతకడం మొదలుపెడితే ఏ సీఎం కూడా పనిచేయలేరన్నారు. ఏదో టెక్నికల్ ఆధారాలు పట్టుకుని చంద్రబాబుని జైలుకు పంపారు అది ఆయన రాజకీయంగా అడ్వాంటేజ్‌గా తీసుకున్నారని తెలిపారు. చంద్రబాబు కుటుంబ సభ్యులు కూడా జగన్ పార్టీ నేతలు రాజకీయాల్లోకి లాగారు వారిపై అనుచిత కామెంట్స్ చేశారన్నారు. అటువంటి కామెంట్స్‌ను తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వారంతా ఖండించామని చెప్పారు. అధికారం మైకంలో జగన్ తీసుకున్న నిర్ణయాలు ఆయనకే శాపంగా మారాయన్నారు. అదే సమయంలో చంద్రబాబు ప్రజల్లో
తిరుగుతూ కష్టపడ్డారని.. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్నారు. రాష్ట్రం విభజన చేసిందనే కోపం అక్కడ ప్రజలకు ఉందని.. అందుకే గత మూడు ఎన్నికలను కాంగ్రెస్ పార్టీని అక్కడి ప్రజలు నమ్మలేదన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడతారని నమ్మకముందన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీకి దేశ ప్రజలు కచ్చితంగా అవకాశం ఇస్తారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా రాహుల్ నేతృత్వంలోనే జరుగుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు కూడా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీనే పూర్తి చేస్తారని స్పష్టం చేశారు. మోడీ ప్రత్యేక హోదా ఇస్తానని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తానని ఇవ్వలేకపోయారన్నారు. ఇప్పుడు టీడీపీ బలంతోనే కేంద్రంలో మోదీ ప్రధానమంత్రి అయ్యారన్నారు. అయినా కూడా చంద్రబాబు ప్రత్యేక హోదా సాధించలేకపోతున్నారని తెలిపారు. గతంలో మోదీకి మద్దతు ఇచ్చిన జగన్ కూడా ప్రత్యేక హోదా తేలేకపోయారు అంటే గతంలో జగన్, ప్రస్తుతం చంద్రబాబు ఫెయిలయ్యారని విమర్శించారు. రాహుల్ గాంధీ వచ్చే ఎన్నికల తర్వాత ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు.. పోలవరం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తారని వెల్లడించారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కొనసాగిన విచారణ

కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్ట్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ బుధవారం హాజరయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్.. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బంది, ఉద్యోగుల జీతాలు, చెల్లింపులపై ఆరా తీశారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు వెంకట అప్పారావు కమిషన్‌కు తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పొరేషన్ నిర్వహణ కోసం వాడినట్లు చెప్పారు. కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం తనిఖీ చేస్తారా? రుణాలు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం తర్వాత రుణాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రుణాలు తీసుకున్న తర్వాత కార్పొరేషన్‌కు ఏమైనా ఆస్తులు వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రస్తుతం ఎలాంటి ఆదాయం లేదని, ఆస్తులు రాలేదని అధికారులు బదులిచ్చారు. బిల్లుల చెల్లింపుల నిబంధనల ప్రకారమే జరిగాయని చెప్పారు. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయంలో కాగ్ నివేదికతో అంగీకరిస్తారా? అని అడగ్గా.. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యం విషయంలో తాము స్పందించలేమని చెప్పారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేశారు. పలు ప్రశ్నలకు తనకు సంబంధం లేదు, తెలియదు, చెప్పలేను అని సమాధానం ఇచ్చారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా ఉండి తెలియదంటే ఎలా?ఖజానాపై అంత భారం పడుతుంటే పట్టింపు లేదా అంటూ ఆమెపై కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.

## త్వరగా ఉమ్మడి పాలమూరు

# ప్రాజెక్టులు పూర్తి



భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రులు పరిశీలించారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. గట్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డికి రూ. 27500 కోట్లు కేటాయించామని ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం గా పూర్తి చేసేందుకు అక్కడికక్కడే పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సంవత్సరంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన అంజనగిరి రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

## తెలంగాణలో రెండ్రోజులు

# భారీ వర్షాలు

**హైదరాబాద్,సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**
ఉత్తర తెలంగాణలోని 14 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాముందని వాతావరణశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులూ వీస్తాయని వెల్లడించింది. బుధవారం హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, గురువారం తేలికపాటి వర్షాలు కురిసే అవకాముందని తెలిపింది. పశ్చిమ - మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగిన అల్పపీడనం బుధవారం బలహీనపడినట్లు తెలిపింది.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

# పునరుద్ధరించాల్సిందే

విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ధి పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మీ హక్కు.. మీ భవిష్యతు..అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బిజెపి ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.

## పూర్తిస్థాయికి సాగర్

# జలాశయం

పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు
ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో వలలో పడ్డ ఒక్కో చేప 20కిలోల వరకు ఉండి పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

## నీట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 128 వ ర్యాంకు సాధించిన కాంపెల్లి కిరణ్మయి

**పాల్వంచ కు చెందిన కాంపెల్లి కిరణ్మయి ని అభినందించిన పలువురు ప్రముఖులు**

**తండ్రి కాంపెల్లి కనకేష్ ప్రోద్బలంతో చదువులో రానిస్తున్నానన్న: కిరణ్మయి**

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ సెప్టెంబర్.25/ అక్షరం న్యూస్**
తండ్రి కాంపెల్లి కనకేష్ ప్రోద్బలంతో చదువులో రానిస్తున్నానన్న కిరణ్మయి నీట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 128 వ ర్యాంకు సాధించారు. పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, సంధ్య పటేల్ దంపతుల ద్వితీయ కుమార్తె కాంపెల్లి కిరణ్మయి పటేల్ తెలంగాణ రాష్ట్ర మెడికల్ యూనివర్సిటీ అయినటువంటి కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నిన్న విడుదల చేసిన ర్యాంకుల జాబితాలో రాష్ట్ర స్థాయిలో 128వ ర్యాంకు సాధించింది. పాల్వంచకు చెందిన కాంపెల్లి కిరణ్మయి పటేల్ నీట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 128వ ర్యాంకు సాధించడం పట్ల పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. కాంపెల్లి కిరణ్మయి పటేల్ 10 వ తరగతి వరకు పాల్వంచలోని రెజినా కార్మేలి కాన్వెంట్ స్కూల్లో చదువుకొని 10 వ తరగతిలో 10 కి 10 జీపీఏ సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారు. అనంతరం ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూప్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, బాచుపల్లి, హైదరాబాద్ లో చదివి 1000 మార్కులకు గాను 973 మార్కులు సాధించి 2024 లో జరిగిన నీట్ పరీక్షలలో 720 మార్కులకు గాను 673 మార్కులు సాధించి ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిలింగ్ మొదటి రౌండ్లో కాకతీయ మెడికల్ కాలేజీ వరంగల్ లో ఎంబిబిఎస్ సీట్ సాధించి ఇంకా మెరుగైన కాలేజీ కోసం తదుపరి రౌండ్ కౌన్సిలింగ్ కోసం వేచియున్నది. ఈ క్రమంలో నిన్న తెలంగాణ రాష్ట్ర ర్యాంకులు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ విడుదల చేయడంతో అందులో రాష్ట్ర స్థాయిలో 128వ ర్యాంకు సాధించడం పట్ల కాంపెల్లి కిరణ్మయి పటేల్ తల్లి,దండ్రులు కాంపెల్లి కనకేష్ పటేల్, సంధ్య పటేల్, మరియు అక్క కాంపెల్లి తన్మయి పటేల్ సంతోషం వ్యక్తం చేశారు. కిరణ్మయి ఉన్నత చదువులు చదివి మంచి వైద్యురాలుగా ఎదిగి నిరుపేదలకు సేవలందించాలని పలువురు ఆకాంక్షించారు.



# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

### కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్



**నాగర్ కర్నూల్ జిల్లా /తెలకపల్లి/సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్ )**

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం మని కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలకపల్లి మండలం పరిధిలోని చిన్నముద్దునూరు గ్రామం లో బాల్య వివాహాలు చేయరాదని ప్రజలకూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం, నా సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తాను. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు. అది చట్ట ప్రకారం నేరం. దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా “చైల్డ్ లైన్” 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కొనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఓ , బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.ఈ కార్య క్రమం లో గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# నిత్య ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరిగా భుజించాలి.

### పదవి విరమణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు ఘన సన్మానం.

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్ )**

మానవ జీవితంలో నిత్యం ఆరోగ్యంగా ఉండుటకు ప్రతిరోజు పౌష్టికాహారం తప్పనిసరిగా పూజించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. ఆలోచన అన్నారు.బుధవారం నాడు బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామ రైతు వేదికలో మాత శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ అవగాహన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఐసిడిఎస్ మాత శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి ఎం.సంగీత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నమోదైన గర్భవతులకు, బాలింతలకు తప్పనిసరిగా పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. గర్భస్థ సమయంలో పౌష్టికార విశిష్టత బాలింత సమయంలో తల్లిపాల విశిష్టత చిన్నారుల అభివృద్ధికి పౌష్టికార విశిష్టతను తప్పనిసరిగా సూచించాలన్నారు. అన్ని రకాల విటమిన్లు కలిగిన ఆహారం,పోషకాహారం,ఖనిజ లవణ పదార్థాలు, పచ్చని ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అదుపు మొత్తంలో భుజించాలని అన్నారు.బిజీనపల్లి మండల పరిధిలో పదవి విరమణ పొందిన గంగారం,వట్టెం అంగన్వాడి కార్యకర్తలు వరలక్ష్మి, ఇందిరమ్మ,వట్టెం మంగనూరు,ఖానాపూర్ ఆయాలు మాశమ్మ, నాగమ్మ,జాఫర్ బి లను పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.వారి సేవలను కొనియాడారు.పదవీ విరమణ పొందిన వారికి ధ్రువపాత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి




ఖాతలప్ప,మహిళా సాధికారత పర్యవేక్షకులు సునీత,సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మీ,పద్మ, రేణుక,శోభారాణి,కృష్ణవేణి,పద్మ,వనజ,భారతి, ఆరోగ్య సూపర్వైజర్లు బాలమణి,శశికళ ఆరోగ్య కార్యకర్తలు టి. యాదగిరి,బొజ్జమ్మా,సలీం, వరలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు,ఆశా కార్యకర్తలు,గర్భిణీలు కౌమారదశ విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేద్దాం

**-ఉద్యమకారుల మండల అధ్యక్షుడు జనగామ రవి**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**

సెప్టెంబర్ 27న జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు జనగామ రవి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఈనెల 27న మధ్యాహ్నం 12 గంటలకు కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణం హరిహర కళా భవన్ లో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఉద్యమకారులందరు 2001 నుండి ఉద్యమం కొరకు శ్రమించిన వారందరూ హాజరుకావాలని కోరారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సర్కార్ కు మద్దతుగా ఉన్నాం కాబట్టి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులందరికీ పింఛన్ తో పాటు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పాలకాని కనకయ్య, కాసర్ల సాగర్ రెడ్డి, పత్తి తిరుపతి రెడ్డి, వేముల రామచంద్రం, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## ఎంపీకి ఘన స్వాగతం పలికిన మాజీ జెడ్పిటిసి టౌన్ ప్రెసిడెంట్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**

పెద్దపెల్లి జిల్లా మంథనిలో భోగి రాజేశం దశదినకర్మలో పాల్గొని వస్తున్న పెద్దపల్లి జిల్లా ఎంపీ గడ్డం వంశీకృష్ణని బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఉమ్మడి కమాన్పూర్ మండల మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, సెంటినరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాటన్ సత్తయ్య సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. మండలంలో పలు సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరడం జరిగింది. అనంతరం పక్కనే ఉన్న రవి టీ స్టాల్ లో టీ తాగుతూ ఎంపీ వంశీకృష్ణ పలువురిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మొలుమూరి శ్రీనివాస్, గెల్లి కృష్ణ, శ్రీనివాస్, కొట్టే సందీప్, మంద రఘునాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాణి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని సౌకర్యాలు మెరుగుపడేలా చూడండి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**



పెద్దపెల్లి జిల్లా మంథనిలో పలు కార్యక్రమంలో పాల్గొని రామగిరి మండలం సెంటినరీ కాలనీకి వచ్చిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ని బుధవారం రామగిరి మండల బిజెపి అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని స్థానిక వాణి పాఠశాలలో సౌకర్యాలు సరిగా లేవని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, కాటం సత్తయ్య, గెల్లి కృష్ణ, రఘునాథ్ గౌడ్, రవి, సంపత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## రోగుల ఆరోగ్యం మెరుగుపరచడంలో ఫార్మసీస్ట్ల సేవలు విలువైనవి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి.స్వరాజ్య లక్ష్మి.**




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్ )**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ఫార్మసీస్ట సేవలను కొనియాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తులు మరియు వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని,మందుల తయారీ నుండి వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట, వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం పట్ల తగు సూచనలు సలహాలు ఇవ్వడం,వాటి దుష్ఫలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్ట పాత్ర ఎనలేనిది అని అన్నారు.

అనంతరం ఫార్మసీస్ట్ ల దినోత్సవము సందర్భముగా కేక్ కట్ చేసి,ఫార్మసీస్టను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కె.రవి కుమార్ నాయక్, డాక్టర్ ఎ.శ్రీనివాసుల ,డాక్టర్ లక్ష్మణ్ ,డాక్టర్ కృష్ణ మోహన్,ప్రభుత్వ ఫార్మసీస్టుల సంఘం అధ్యక్షుడు మల్లిపెద్ది సురేష్ కుమార్, శ్రీనివాసులు,వెంకటేష్, బాలరాజు,కుమార్, సంతోష్ కుమార్,సురేష్, కుమార చారి జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసీస్ట్ లు హాజరయ్యారు.

## మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

**ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ )**

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ తెలిపారు రాజీ పడదగిన కేసులో ఉన్నవారు రాజమార్గం ద్వారానే పరిష్కరించుకోవడమే మంచిదని, దీని ద్వారా సమయం వృధా కాదని కక్షలు,కారుణ్యాలు తగ్గుతాయని తద్వారా స్నేహభావం పెంపొందుతుందని అన్నారు . మీ ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ తేదీ 24-09-2024 నుండి 28-09-2024 వ తారీకు వరకు సిరిసిల్ల జిల్లా కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని అన్నారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మీపై కానీ, మీకు తెలిసిన వాళ్లపై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని పూర్తి పరిష్కారం (రాజీ) చేసుకుని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా మూసి వేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. గొడవ పడిన, ప్రమాదాలు జరిగిన, చీటింగ్ కు , వివాహ లకు సంబంధించిన, చిన్న చిన్న దొంగతనాలు, మరియు ఇతర రాజీ పడ దగ్గ కేసులు , ఈఋఊ మెగా లోక్ అదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నట్టు వంటి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.




## మార్కెట్ యార్డు, పార్కు కార్యాలయ పరిసరాల పరిశుభ్రతపై సమీక్ష



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షర న్యూస్:**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు గారి ఆదేశాల మేరకు ఎస్వోటుజియం జి.రఘుపతి, ఏరియా పర్యావరణ, పర్సనల్, సివిల్, ఆటవీ విభాగాల అధికారులతో కలిసి సెంటినరీ కాలనీలోని మార్కెట్ యార్డు, బస్ స్టేషన్, పార్క్ , జి.యం.కార్యాలయ పరిసరాలను సందర్శించి పరిశీలించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రదేశాలలో పరిశుభ్రత కోసం రూపొందించాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ విభాగాధిపతి పి.రాజేంద్రప్రసాద్, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, అటవీ అధికారి బి.కళ్యాణ్, సూపర్ వైజర్ యాకూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## దొంగను పట్టుకున్న ఆలయ పూజారి శ్రావణ్ని సన్మానించిన భక్తులు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

రామగుండం విద్యుత్ నగర్ భక్తంజనేయ స్వామి వారి దేవాలయం లో ఇటీవల దొంగలు పడి ఆభరణాలు దొంగలించబడినాయి. దీని పై ఆలయ ప్రధాన అర్చకులు ఆటూరి శ్రావణ్ పోలీసు లకు సమాచారం ఇచ్చి అంతటితో ఆగకుండా అనుమానితులపై నిఘా పెట్టి ఆభరణాలను దొంగిలించిన వ్యక్తిని మరియు ఆభరణాలను చాకచక్యంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ పట్టుకుని పోలీసు లకు అప్పగించారు. ఈ మేరకు ఆటూరి శ్రావణ్ గారిని రామగుండం పట్టణ ఆంజనేయ స్వామి భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది. ఇంకా పూర్తిస్థాయిలో ఆభరణాలు రికవరీ కాలేదు అని రికవరీ అయ్యేవరకు దొంగలను వదిలే ప్రసక్తే లేదు అని పండితులు ఆటూరి శ్రావణ్ తెలిపారు. కాగా వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రధాన అర్చకులు వానమామలై రామాచారి , అఖిలభారతీయా అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర సభ్యుడు జనగామ తిరుపతి పండితుడు ఆటూరి శ్రావణ్ ని అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో బాధ్యత తో దొంగిలింప పడ్డ స్వామి వారి ఆభరణాలను పట్టుకోవడం గొప్ప విషయం అని అన్నారు. హిందు దేవాలయాల్లో దొంగతనాలు మరియు దేవాలయాలపై దాడులు చేస్తూన్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేసారు. సంఘవిద్రోహక శక్తులు , అల్లరి మూఖలు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇలా చేస్తున్నారు అని మండిపడ్డారు. అలాగే తిరుపతి లడ్డులో చేసిన కల్తీ తో పాటు మనం దేవుని కొరకు ఏర్పాటు చేస్తున్న ఎన్నో వస్తువులు కల్తీకి గురి అవుతున్నాయి అని వాటికోసం కూడా ప్రచారం చేసి కల్తీని నిర్మూలన చేసే విధంగా పోరాటం చేయవలసిన అవసరం ఉంది పేర్కొన్నారు.సనాతన ధర్మ పరిరక్షణ కొరకు ప్రతి హిందువు ముందు ఉండాలి అని వారు విజ్ఞప్తి చేశారు .

## వ్యక్తిగత రక్షణ పరికరాలపై పారిశుధ్య సిబ్బందికి అవగాహన




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వచ్ఛతా హీ సేవా %-% 2024 కార్యక్రమంలో భాగంగా వ్యక్తి గత రక్షణ పరికరాలను ఉపయోగించుకోవడంపై నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యక్తి గత రక్షణ పరికరాల ఆవశ్యకత , వాటిని వాడడంలో నిర్లక్ష్యం వహిస్తే సంక్రమించే వ్యాధుల గురించి కామ్ ఫౌండేషన్ ప్రతినిధులు నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , కామ్ ఫౌండేషన్ ప్రతినిధి చిన్ని కృష్ణ , సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ బంగి అనిల్ కుమార్ తో కలసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకా%శీ%క్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయించి అనేక ప్రోత్సాహకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని అన్నారు. కుటీర పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక మహిళలు , స్వశక్తి మహిళలు ముందుకువస్తే ప్రభుత్వ పథకాల ద్వారా వారు వ్యాపారంలో నిలదొక్కుకునేందుకు సహకారం అంది%శీ%చడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి సహకారం అందించడానికి పట్టణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఏర్పాటు చేసిన మెప్మా విభాగం కృషి చేయాలని కోరారు. తనకు కేటాయించిన డివిజన్ లో ని మహిళా సంఘాలకు ఇటీవల రూ 50 లక్షల వరకు బ్యాంక్ లి%శీ%కేజీ మంజూరు కావడానికి కృషి చేసిన సి ఎల్ ఆర్ పి కవితను అభినందించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి విజయా రాణి క్యాంటీన్ నిర్వాహకులు పదిహేడవ డివిజన్ కు చెందిన సంతోషి మాత స్లమ్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులు సుహాసిని , దీపిక , రాధలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని స్వయం ఉపాధి పొందడానికి యూనిట్ల స్థాపనకై మహిళలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఇ ఇ రామన్ , డి ఇ లు జమీల్ , హన్మంతు నాయక్ , ఆర్ ఐ శంకర్ రావు , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు శ్వేత , స్వరూప , స్వప్న , సి ఎల్ . ఆర్ . పి కవిత , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎంసీ స్థలం ముమ్మాటికీ గ్రామానిదే...

**పోలీసుల ముందస్తు అరెస్టులను నిరసిస్తూ బయ్యారంలో రాస్తారోక...**
**అఖిలపక్ష నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నాం...**
**అరెస్టు చేసిన నాయకులను బేషరుతుగా విడుదల చేయాలి...**
**కబ్జాదారులకు మద్దతుగా పోలీసుల కవాతులు చేయడం సరైంది కాదు...**
**అఖిలపక్షం తలపెట్టిన ర్యాలీని భగ్నం చేయడం దుర్మార్గం...**
**గ్రామ అభివృద్ధి స్థల వ్యవహారంలో ప్రభుత్వం మరియు అధికారులు ప్రజల పక్షాన ఉండాలి...**






**మహబూబాబాద్ /బయ్యారం /సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల అఖిలపక్ష పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ ఆయా పార్టీ నాయకులు మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, ప్రజాపంథా మాస్ లైన్ నాయకులు ఉమ్మగాని సత్యం, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మురళి నాయక్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కొత్త వినయ్ బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి స్థలమైన సీఎంసి స్థలాన్ని కొందరు స్వార్ధపరులు ఏజెన్సీ చట్టాలను ఉపయోగించుకొని కబ్జా చేయాలని చూస్తున్న క్రమంలో సీఎంసీ స్థలం మండలానికి దక్కాలని శాంతియుతంగా నిరసన చెయ్యాలని అఖిలపక్ష పార్టీలు పిలుపునిచ్చాయని,అందులో భాగమే నిఘవర్గాల సమాచారం మేరకు అఖిలపక్షం తలపెట్టిన ర్యాలీని భగ్నం చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం బయ్యారాన్ని చుట్టేసి ఉదయం నుండే అఖిలపక్షం నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి గార్ల, డోర్నకల్, మహబూబాబాద్ తదితర పోలీస్ స్టేషన్ కు తరలించడం సరైంది కాదని, ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగినప్పుడు రోడ్డెక్కి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అంతమాత్రాన అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని, అంతే కాకుండా గ్రామాభివృద్ధి స్థలాన్ని కాజేసే ద్రోహులకు మద్దతుగా బయ్యారంలో పోలీసు కవాతుల చేయడం, ఎన్నడూ లేని విధంగా జిల్లా నుండి వందల సంఖ్యలో పోలీసులు బయ్యారం మొత్తాన్ని చుట్టుముట్టి ముఖ్య నాయకులను అరెస్టు చేయడం, మండల ప్రజలను భయాందోళన గురి చేసే విధంగా పోలీసులు వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అంతే కాదు గ్రామ అభివృద్ధి స్థల వ్యవహారంలో ప్రభుత్వం మరియు అధికారులు ప్రజల పక్షాన ఉండాలి కానీ భూకబ్జా కోరల పక్షాన ఉండరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, మేధావులు, విద్యావంతులు, ప్రజా నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్





**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ సెప్టెంబర్.25/ అక్షరం న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాలను మరియు డ్రైనేజీ నిర్మాణం పనులను పరిశీలించి, ఆసుపత్రిలోని అన్ని వార్డులు మరియు ల్యాబ్, ఎక్సరే రూమ్ ,ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్స్ ను తనిఖీ చేశారు. అక్కడి వైద్యులను కలిసి రోగుల వివరాలు, వారికి అందుతున్న వైద్యంపై చర్చించారు. ఆసుపత్రిలోని వైద్యం కోసం వచ్చిన చిన్నారులను, వృద్ధులను, గర్భిణీ స్త్రీలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని మందుల కొరత లేకుండా చూడాలని,వైద్యులు, సిబ్బంది ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల మరియు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వాసుపత్రిలోని నూతనంగా నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్ యొక్క పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని సూచించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని ప్రధాన సమస్యలను డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు కలెక్టర్ కు వివరించగా.. త్వరితగతిన పనులను పూర్తి చేపిస్తానని కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, మరియు వివిధ శాఖల అధికారులు ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎం ఓ,డాక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం జిల్లా కలెక్టర్: జితేష్ వి.పాటిల్**

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కొనియాడారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ ఓ భాస్కర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కార్మికులకు సూచించారు. పారిశుద్ధ్య కార్మికులంతా వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. నిత్యం పారిశుద్ధ్య చర్యల్లో నిమగ్నమయ్యే కార్మికులు ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రజా సేవలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని వారికి పలు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యతను ఇవ్వనుందని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజా రోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మి కులు అందిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశుద్ధ్య కార్మికులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మున్సిపల్ కమిషనర్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే ఏకైక లక్ష్యం..

**జర్నలిస్ట్ యూనియన్ నేతల ఏకగ్రీవ తీర్మానం..**
**హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నిక...**
**హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు.**
**జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహం..**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్న ఏకైక లక్ష్యంతో మూడు జర్నలిస్టుల యూనియన్ల పెద్దలు ఏకతాటిపై వచ్చి ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టి హౌసింగ్ కమిటీ ప్రక్షాళన తధానంతరం నూతన కార్యవర్గ ఎంపికకు శ్రీకారం చుట్టాలని సూచించారు. హౌసింగ్ కమిటీ అత్యవసర సమావేశంలో నూతన అధ్యక్షులుగా కనకం సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని మంచి కంటి భవనంలో బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మనం వెంకటేశ్వర్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు నేతృత్వంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మం హౌసింగ్ కమిటీ ప్రక్షాళన చేసి తధానంతరం నూతన కమిటీని ఎన్నుకోవాలన్నా తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు లు దానిని బలపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాల ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా హౌసింగ్ కమిటీ ఆ దిశగా అడుగులు వెయ్యాలని సూచించారు. పదవులు ముఖ్యం కాదని, ఇళ్ల స్థలాలు సాధించడమే ప్రధమ కర్తవ్యమని అందుకు ప్రతి జర్నలిస్టు తమ వంతు సహాయ సహకారాలు అందించి సంయమానంతో ఉండాలని కోరారు.

**హౌసింగ్ కమిటీ అధ్యక్షునిగా కనకం సైదులు**

హౌసింగ్ కమిటీ పాలకవర్గ సమావేశం అత్యవసరంగా బుధవారం సమావేశమయ్యారు. హౌసింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్లు పాల్గొని ఏకగ్రీవంగా హౌసింగ్ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. టెన్ టీవీ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనకం సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనకం సైదులు అధ్యక్షతన తధానంతరం జరిగే సమావేశంలో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తోపాటు నూతనంగా కమిటీ కి మరి కొంతమంది సభ్యులను ఎన్నుకోనున్నారు.



మొత్తం మీద జర్నలిస్ట్ యూనియన్ పెద్దలు, హౌసింగ్ కమిటీ ఇరువురు కూడా ఏకతాటిపై వచ్చి ఇళ్లస్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జర్నలిస్ట్ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని తెప్పించాయి. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నూతన కమిటీ ఎన్నిక అనంతరం మంత్రులను కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపన్నున్నారు. ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు, డైరెక్టర్లు ఖదీర్ ,వాసు, మైస పాపారావు, అప్పారావు, మాటేటి వేణు, సివిఆర్ శ్రీను, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టు నేతలు ప్రశాంత్ రెడ్డి, సాగర్, చక్రవర్తి, మహేందర్, శ్రీధర్, మోహినిద్దీన్, నాగరాజు, కొరకొప్పుల రాంబాబు ,ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మహిళా ప్రతినిధి ఈశ్వరి, చెరుకుపల్లి శ్రీనివాస్, కె.వి, పురుషోత్తం, మేడి రమేష్, జానీ పాషా, అమరవరపు కోటేశ్వరరావు, కిరణ్, సత్యనారాయణ, వెంకటకృష్ణ, రాము, వెంకట్, పులి శ్రీను, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఉత్కంఠం శ్రీను, గుండ్ల రాంబాబు, మోహన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**
**ఓవర్ లోడింగ్ వాహనాలపై రవాణా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలి**
**రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ : జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /సెప్టెంబర్.25/ అక్షరం న్యూస్**

జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ హాలులో రోడ్డు భద్రత పై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్ గా ఉండేందుకు జాతీయ రహదారుల పక్కన ఉండే పెట్రోల్ బంకులు, దాబాలలో పనిచేసే వారికి, యువతకు, ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన కలిగించాలన్నారు . జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారి సదానందం కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లందు మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత గళం వినిపిస్తా..!

**వీరన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..**
**ఎమ్మెల్సీ బరిలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత**
**బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికి యువత**
**కొత్తకొండ వీరభద్రుడిని దర్శించుకున్న నరేందర్ రెడ్డి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందితే నిరుద్యోగ యువత గొంతుకనవుతానని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామిని బుధవారం దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముల్కనూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక,జాబ్ క్యాలెండర్లు విడుదల చేయక, ఒకవేళ నోటిఫికేషన్లు వచ్చినా, పరీక్షలు నిర్వహించినా ఉద్యోగ నియామకాలు పూర్తి కావడానికి యెడ్లు గడుస్తున్నాయని స్పష్టం చేశారు. దీంతో నిరుద్యోగుల సమస్యలు తీరక నష్టపోతున్నారని ఆరోపించారు. ఏండ్లు గడుస్తున్నా ఉద్యోగులకు డీఏ, ఇంక్రిమెంట్లు తదితర బకాయిలు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే తాను నిరుద్యోగులు, ఉద్యోగుల తరపున గళం వినిపించేందుకు కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తనను ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా స్వచ్ఛందంగా సేవ చేస్తానని,ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసి



గెలిచిన వారందరూ రాజకీయ నాయకులు కావడం వల్ల వారు నిరుద్యోగుల గురించి కానీ, ఉద్యోగుల సమస్యల గురించి గానీ పట్టించుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యావేత్తగా విద్యాసంస్థల అధినేతగా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ సక్రమంగా అమలయ్యేలా, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం పట్టభద్రుల నమోదు పై దృష్టి సాధించామని,2018 లో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. రాజకీయ పార్టీ గుర్తుపై లేదా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని అన్నారు. పట్టభద్రులు నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలలో సుమారు 30 లక్షల వరకు పట్టభద్రులు ఉండగా గత ఎన్నికల్లో లక్ష ఇరవై వేలు మాత్రమే నామమాత్రంగా నమోదు చేసుకున్నారని తెలిపారు. గతంలో ఓటు హక్కు పొందిన వారు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డు కారాదు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి: జి.భానుమతి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/సెప్టెంబర్.25/ అక్షరం లీగల్ న్యూస్**

దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డు కాదని, ఆత్మ న్యూనత భావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి పేర్కొన్నారు. ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెం లోని బాబు క్యాంప్ లో ఉన్న భవిత సెంటర్ లో మూగ, చెవిటి పిల్లలకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగ న్యాయమూర్తి మాట్లాడుతు అంగవైకల్యాన్ని జయించి చాలామంది దివ్యాంగులు అనేక రంగాలలో విజేతలుగా రాణించారని కొనియాడారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలోని పన్నాలాల్ టెక్స్టైల్ అధినేత సరంజన్ కుమార్ అగర్వాల్ బదిరులకు వినికిడి మిషన్ ను న్యాయమూర్తి చేతుల మీదుగ అందించారు. అనంతరం పిల్లలకు బిస్కెట్, చాక్లెట్స్ ను న్యాయమూర్తి అందించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాధా మోహన్, న్యాయవాదులు అడపాల పార్వతి, మెండు రాజమల్లు, ఎంఈఓ జుంకీలాల్, డాక్టర్ బి.బాలాజీ, డాక్టర్ కే.సామ్సన్, నాగరాజు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్, భవిత సెంటర్ టీచర్ పొన్నం సిద్దయ్య, శ్రీరామ్, సంతోష్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్

## చట్టల అమలు, అంతర్గత భద్రత, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, దర్యాప్తు చేయడం మరియు శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగుపరచు కోవచ్చు: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో నిర్వహించారు.డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ .,ఐజి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్ అధికారులకు మరియు సిబ్బంది కి లి1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లి లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ లి2.యాంటి సబాటేజ్ చెక్‌లి ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, లి3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్‌లి లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, లి4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్‌లి ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు అక్టోబర్ 4 న రామగుండం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని ఆరోజు ఎంపిక బడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్ కీ ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం మరియు దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బంది ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. డ్యూటీ మీట్ లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు ఉపయోగపడుతుంది అన్నారు. పరిశోధన, పోలీస్ ఫోటోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్, స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు, విధ్వంస నిరోధక తనిఖీలు మరియు పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు, పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు సిబ్బంది జోన్ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రామగుండం కమిషనర్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు గోదావరిఖని ఏసిపి, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సురేంద్ర లు, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## లోడింగ్ అన్ లోడింగ్ హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా హమాలీ కార్మికునికి 50 సం,, పైబడిన వారికిరూ,, 15000 పింఛన్ ఇవ్వాలి,

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ డిమాండ్.




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్ )**
నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తిగా ఉన్నటువంటి హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డ్ ద్వారా హమాలి కార్మికులకు లేబర్ కమిషనర్ ద్వారా హమాలీ కార్మికులకు సంఘాలను ఐడెంటి చేసి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి, 50 సంవత్సరాలు దాటిన తర్వాత పింఛన్ నెలకు పదిహేను వేల రూపాయలు ఇవ్వాలి, కార్మికుడు మరణిస్తే10 లక్షలు ఇవ్వాలి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివ శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామం లోని లోడింగ్ ఆన్ లోడింగ్ హమాలీ కార్మికులు సమావేశం నిర్వహించి వారి సమస్య పై మాట్లాడుతూ హమాలీ కార్మికుల వెన్నుపూసలు అరగడం వలన పనిచేయడంలో ఇబ్బంది పడుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో హమాలి యూనియన్ అధ్యక్షుడు సంఘన మౌని బాలస్వామి, ఉపాధ్యక్షులు కె వెంకటస్వామి, రాముడు జంపయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు,

## విశ్వభారతిలో మండల స్థాయి కళోత్సవాలు ప్రారంభం



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని విశ్వభారతి విద్యాలయము లో బుధవారం మండలస్థాయి కళోత్సవాలు ప్రారంభమయ్యాయి. మండల విద్యాదికారి జి. చంద్రయ్య ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ%శీ% ఆధ్వర్యలో ఆయా రాష్ట్రాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధించుటకు సహా పాఠ్యాంశాలు తోడ్పడతాయని విద్యాధికారి తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయికి సెలెక్ట్ అవుతారు. ఈ పోటీలు వోకల్ మ్యూజిక్, ఇన్స్ట్రుమెంట్ మ్యూజిక్, డ్యాన్స్, మైమ్, డ్రాయింగ్, స్టోరీటెల్లింగ్ అంశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, రామగుండం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, విశ్వాభారతి విద్యా సంస్థల కరస్పాండెంట్ బందరపు యాదగిరి , శ్రీనివాస్, తిరుపతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోదావరిఖని, రామగుండం ఉన్నత పాఠశాల, సోషల్ వెల్ఫేర్ రామగుండం, దుర్గయ్యపల్లి , నవోదయ, సెయింట్ జోసెఫ్, విశ్వభారతి విద్యాలయాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డ్రాయింగ్ పోటీల్లో పూనమ్, శ్రీసాయి సహాని, రాహుల్, ప్రవల్లిక , గాయత్రి, శ్రీవిద్యలక్ష్మీ ప్రసన్న లు గెలుపొందారు.

## దసరా సందర్భంగా ఉచిత కర్ర సాము ఆఖాడ శిక్షణ ప్రారంభించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని విశ్వభారతి హై స్కూల్ ఆవరణలో బుధవారం కంది నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ హనుమాన్ అఖాడ ఉచిత శిక్షణ శిబిరాన్ని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు కర్ర సామ కత్తి సాము చేశారు .ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, నిర్వాకులు కంది నాగరాజు, కంది చంద్రయ్య కంది ఆంజనేయులు, కంది సాగర్, ముత్యాల సాయిరాం కంది రణధీర్, కీర్తన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి పెండ్యాల మహేష్, ముచ్చుకుర్తి రమేష్ ఈ. రవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి ఏటా అక్కడ నిర్వహిస్తూ ఎంతోమందికి కర్ర సాము నేర్పిస్తున్న కంది నాగరాజును ఎమ్మెల్యే అభినందించారు. ఇందుకు సహకరిస్తున్న విశ్వ భారతి స్కూల్ యాజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం లోంక కేసారం గ్రామంలో గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో పేద కుటుంబానికి చెందిన కారుపాకల స్వరూప మృతిచెందగా వారి కుమారుడైన కారుపాకల కిరణ్ కు 25 కిలోల బియ్యాన్ని అందజేసిన కల్వచర్ల యువకులు. ఈ కార్యక్రమంలో యువత మాట్లాడుతూ ఇలాంటి చిన్న చిన్న సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు మేమే కాకుండా ఇతర యువకులు కూడా ఆదర్శంగా తీసుకొని సహాయ సహకారాలు చేయాలని కోరుకుంటున్నాం. ఈ సేవా కార్యక్రమాలు మేము రాజకీయము కోసం కాకుండా కేవలం సేవగానే భావించి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో యువకులు చిట్టి మహేష్, రణవేణి అన్వేష్, బత్తిని రవితేజ, మైలగాని నవీన్, గొంతి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30న "చలో హైదరాబాద్" ను జయప్రదం చేయండి



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రెండు ఐ ఎఫ్ టి యు యూనియన్ల పిలుపులో భాగంగా "నాలుగు లేబర్ కోడ్స్", మూడు నేర చట్టాల సవరణలను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని మహా ధర్నా "చలో హైదరాబాద్" పోస్టర్లను బుధవారం ఎన్ టి పి సి. ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు "చిలుక శంకర్" పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరణలు చేయడం కార్మికులను పట్టు బానిసలుగా చేయడానికి తీవ్రంగా కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆ హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.
ఈ యొక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రెండు "ఐ ఎఫ్ టీ యు" ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా ప్రదర్శనలో అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బి బుచ్చయ్య, డి రాజేశం,అర్ రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా.....ఆపదలో ఆదుకుంటూ

### ఆదర్శంగా నిలుస్తున్న పోచమ్మ యూత్ సభ్యులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ )**
మానవత్వమే మంట కలుస్తున్న నేటి కాలంలో పేద ప్రజలకు తమ వంతుగా సహాయం అందిస్తూ నవత్వాన్ని చాటుకుంటున్నారు ఆ యూత్ సభ్యులు. కన్న పేగు బంధాన్నే దూరం కొడుతున్న మనుషులున్న సమాజంలో నిరాశ్రయులైన నిరుపేదలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. కష్టాల్లో కొట్టుమిట్టాడుతూఆపన్నహస్తం కోసం ఎదురుచూసే అభాగ్యులకు చేయూతనిస్తున్నారు. ధైర్యాన్ని కల్పిస్తూ, నిరాశ్రయులైన నిరుపేదలకు%పోచమ్మ యూత్ యువకులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చిన ఇంటికి పెద్దకొడుకుల్లా అండగా ఉంటూతమ వంతుగా ఆర్థిక సహాయంతో పాటునిత్యావసర సరకులు పంపిణీ చేసి, మానవత్వం చాటుకుంటున్నారువివరాల్లోకి వెళితే... ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో లో ఇటీవల మరణించిన పారిశుద్ధ్య కార్మికుడు మీస లక్ష్మీపతి అనే వ్యక్తి గ్రామపంచాయతీ విధులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందడం తో .వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేసారు. మృతుని కుటుంబం వారికీ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ, బాధితులకు అండగా నిలుస్తున్న పలువురికి పోచమ్మ యూత్ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. ఆపద ఉందని తెలియపరచగానే అండగా ఉంటూ ముందుకు సాగుతున్నారు తమ దృష్టికి వస్తే ..పరిసర ప్రాంతాల్లో నివసించే%ౕ%పేద ప్రజలకు సాయం చేయనున్నట్టు చెప్పారు. సేవా కార్యక్రమాలలో ముందుంటామని%ౕ%యువజన సంఘాలకు ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు

## 28న జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

### రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు... అహంకారాన్ని వదిలిపెట్టండి..

### రాజీమార్గమే రాజామార్గం : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 28వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో పునఃప్రారంభమైన సబ్ స్టేషన్...



**మహబూబాబాద్/గార్ల /సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్...**
ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో సత్యనారాయణపురం సబ్ స్టేషన్ ప్రారంభమైంది. ఇటీవల ఎమ్మెల్యే కోరం కనకయ్య సత్యనారాయణపురం సబ్ స్టేషన్ ను పరిశీలించి, ఈ ప్రాంత ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నత అధికారులతో మాట్లాడి సీఎండీ వరుణ్ రెడ్డి ఐఏఎస్ ను ఒప్పించి విద్యుత్ ఉన్నత అధికారుల సహకారంతో గార్ల మండలం, సత్యనారాయణ పురం వద్ద గల సబ్ స్టేషన్ పునప్రారంభం చేయడం జరిగింది. ఈ సబ్ స్టేషన్లో మరమ్మత్తులు జరుగుతున్నాయని,సబ్ స్టేషన్ పూర్తి స్థాయిలో మరో వారం రోజుల్లో విద్యుత్ సేవలు అందించనుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఎంతో కాలంగా ప్రారంభానికి నోచుకోని సబ్ స్టేషన్ ఎమ్మెల్యే కోరం చొరవతో ప్రారంభం కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సబ్ స్టేషన్ ప్రారంభానికి సహకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కు గార్ల మండల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సీఈ కిషన్, ఎస్ఈ నరేష్, డీఈ విజయ్, ఏ డి ఈ రమేష్, ఏ ఈ మహేందర్ బాబు లు పాల్గొని సబ్ స్టేషన్ ను పునః ప్రారంభించారు.

## హైదరాబాద్ నగర అభివృద్ధి కొరకై ఇండోర్ పర్యటన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 25 అక్షరం ప్రతినిధి**
గ్రేటర్ హైదరాబాద్ నగరాభివృద్ధి లక్ష్యాలను పురస్కరించుకుని, మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని ఇండోర్ నగరానికి వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్, ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్, అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, ఇతర ఉన్నత అధికారులతో సమావేశం పాల్గొన్నారు. సమావేశంలో ఇండోర్ నగరంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం నిర్వహణ, పట్టణాభివృద్ధి అంశాలను ప్రాథమికంగా పరిశీలించారు. గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్ లో అమలవుతున్న అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నాం అన్ని అన్నారు. ప్రత్యేకంగా, పట్టనాభివృద్ధి, పరిశుభ్రత, రహదారి నిర్వహణలో ఇండోర్ నగరం చూపిన విజయం చాలా అవసరం అని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, ఇతర పౌర సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రాధాన్యంగా చేపట్టబడతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్, ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్, అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, ఇతర ఉన్నత అధికారులు, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మహాగర్జన సభను విజయవంతం చేయాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 25:**
విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న హైదరాబాద్ లో ని ఇందిరా పార్కు వద్ద జరిగే విద్యార్థి మహాగర్జన సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్ఎస్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కందుకూరి వంశీ తేజ, రవి, కిరణ్, అజయ్, మానస, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రాజ భాష హిందీ వాడకాన్ని ప్రోత్సహించడానికి ఎన్టిపిసి ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన పోటీలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి లో రాజభాష హిందీ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఈనెల 14 నుంచి వివిధ రకాల పోటీలు నిర్వహిస్తూ అనేక రంగాలకు చెందిన వ్యక్తులను పాల్గొనేలా చేస్తున్నారు. ఇప్పటికే హిందీ కథల పోటీ వ్యాసరచన పాటలు కవితల పోటీలు నిర్వహించారు. సంస్థపరంగా ఉద్యోగులకే కాకుండా ప్రైవేటు వ్యక్తులకు కూడా పలు పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్టిపిసి కి తో సంబంధం ఉండే వివిధ రంగాలకు చెందిన వారిని పోటీలకు ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా ఉద్యోగ అభివృద్ధి కేంద్రంలో బుధవారం హిందీ కథల పోటీ నిర్వహించారు. పలు కథలను హిందీలో చెప్పే ఈ పోటీలో స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని హిందీ విభాగం అధికారులు నిర్వహిస్తున్నారు.

# సీపీఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
నవంబర్ 23,24 తేదీలలో ఎన్టీపీసీ జ్యోతి నగర్ లో నిర్వహించే సీపీఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం బుధవారం ఎన్టీపీసీ జ్యోతి నగర్ శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా హాజరైనసీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించకుండా మతోన్మాద ఎజెండాను దేశంలో ముందుకు తీసుకువస్తూ ఐక్యంగా ఉన్న ప్రజలను విడ గొట్టే ప్రయత్నాలు చేస్తున్నది ,భారత రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే కుట్రలు చేస్తున్నది.కార్మికులు పోరాడిసాదించుకున్న కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లనూ తీసుకువచ్చింది.వీటన్నింటినీ కాపాడుకోవడం కోసం బలమైన ఐక్య పోరాటాలను నిర్వ హించాలి,అలాగే మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు చేయడంలోనిర్లక్షం చేస్తున్నది. నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల వెంటే ఉంది ప్రజా సమస్యలపై పోరాడుతూ కార్మిక వర్గ పోరాటాలకు అండగా ఉంటున్న సీపీఎం పార్టీ పెద్దపల్లి జిల్లా మహాజభలు నవంబర్ 23,24 తేదీలలో ఎన్టీపీసీ జ్యోతి నగర్ లో నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మహాసభల విజయవంతనికి ప్రజలు ఆర్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆహ్వాన సంఘాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య ప్రకటించారు గౌరవ అధ్యక్షులుగా. వై యాకయ్య,, అధ్యక్షులుగా నాంసాని శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎం రామాచారి, కోశాధికారిగా బిక్షపతి ఎంపికయ్యారు..కమిటీలో చీఫ్ ప్యాట్రెన్స్, ప్యాట్రే న్స్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు గా జిల్లాలోని సిపిఎం పార్టీ నాయకత్వం అంతా ఉంటుంది. ఈ కార్యక్రమంలో వై యాకయ్య, ఏ.ముత్యం రావు, ఏం రామాచారి, ఏ మహేశ్వరి, వి కుమార్ స్వామి, ఎన్ శంకర్, జి లక్ష్మారెడ్డి, జి జ్యోతి, ఎస్ రవీందర్, కే అశోక్, ఎన్ బిక్షపతి సిహెచ్ శైలజ, ఏ నర్సింగరావు, టి మల్లేష్, పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ ని విమర్శించే నైతిక హక్కు మాక్కాన్ సింగ్ లేదు

**పదేళ్ల కేసీఆర్ పాలన సింగరేణి లో సర్గయుగం -= సింగరేణి కార్మికులకు నికర లాభంలో 33 శాతం చెల్లించాలి**

**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి కార్మికులకు సంస్థ నికర లాభంలో 33 శాతం చెల్లిస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటించించిన విధంగా కార్మికులకు చెల్లించాలని కేటీఆర్ మాట్లాడితే వారిపై మాక్కాన్ సింగ్చేసిన విమర్శలను ఖండిస్తూన్నమని కేటీఆర్ ని విమర్శించే స్థాయు గాని నైతిల హక్కు మాక్కాన్ సింగ్ కు లేదని మాజీ ఎమ్మెల్యే కోరు కంటిచందర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరు సమావేశం ఆయన మాట్లాడారు. నందమూరి బాలకృష్ణ ను మరిపించే విధంగా తట్ట చెమ్మస్ తోని కార్మికుల డ్రెస్ తో అసెంబ్లీ లోకి వెళ్లిన మాక్కాన్ సింగ్ సింగరేణి కార్మికుల పట్ల గాని వారి సంక్షేమం కోసం పట్టింపులేదన్నారు. చంద్రబాబు నాయుడు హాయంలో సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను తీసేస్తే వాటి కొనసాగింపు కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ చేశారన్నారు. పదేళ్ల కేసీఆర్ గారి పాలన సింగరేణి కి సర్ణయుగమని సంక్షేమంతో పాటు సింగరేణి లో విప్లవాత్మకమైనమార్పులు తీసుకు రావడం ద్వారా సింగరేణి అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. సింగరేణి లాభాలు గణనీయంగా పెరగడంతో వాటికి అనుగుణంగా కార్మికులు లాభాల వాట పెంచుతూ కార్మిక పక్షపాతిగా కేసీఆర్ నిలిచారన్నారు. కేసీఆర్ వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించారని 19 వేల మంది సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత వారకే దక్కుతుందన్నారు. సింగరేణి కార్మికుల తల్లిదండ్రులు వైద్యసదుపాయంతో పాటు ఇళ్ల నిర్మాణానికి కార్మికులకు 10 లక్షల రుణాలు అందిచారన్నారు.ఇక్కడ ఎమ్మెల్యేకు కార్మిక ఉద్యమాలు అంటే తెలియదని ఏ కార్మిక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర లేదన్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో సింగరేణి నికర లాభాన్ని ప్రకటించారని వారు ప్రకటించిన విధంగా సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో వచ్చిన లాభాలను కార్మికులకు చెల్లించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటాపై కార్మికులు చీదరించుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.లాభాల వాట 33 శాతం చెల్లించాలని ధర్నాలు చేస్తున్న టిబిజికఏస్ నాయకులపై కేసులు పేడుతున్నరన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బెదిరేది లేదని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో వందలాది కేసులను ఎదోర్కోని జైలు కు వేళ్లిన చరిత్ర తమదన్నారు. సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల వాట ప్రభుత్వం చేల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్ అయుత శివకుమార్ కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి దేవి గాధం విజయ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి చల్లగురుల మెగిళి బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆడప శ్రీనివాస్ జహిద్ పాషా పీచర శ్రీనివాస్ ఇంజపురి నవీన్ కోల సంతోష్ గౌడ్ రాజేషం యసర్ల తిమ్మెతి కౌటం బాబు జడ్సన్ జిట్టవేని ప్రశాంత్ కుమార్ సందెల మల్లయ్య ధర్మాజీ కృష్ణ ముద్దాసాని సంధ్యా రెడ్డి సట్టు శ్రీనివాస్ ఇరుగురాల్ల శ్రావన్ చింటూ వడ్లూరి రాములుస్నప్ప ఆవునూరి వెంకటేష్ కర్రి ఓదేలు లక్ష్మి రమాదేవితదితరులు పాల్గొన్నారు

## ఆనారోగ్య సమస్యలతో రిజర్వాయర్‌లో పడి గృహిణీ ఆత్మహత్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) సెప్టెంబరు 25:**
ఆనారోగ్య సమస్యలను భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ లో పడి గృహిణీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కుసుంబాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని చర్లతండాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..చర్ల తండాకు చెందిన గుగులోతు సుక్కమ్మ (46) గత పదిహేను సం వత్సరాల నుండి షుగర్ తదితర వ్యాధులతో భాదపడుతుంది. ఆరు నెలల నుండి తీవ్ర ఆనారోగ్య సమస్యలు తలెత్తడంతో జీవితంపై విరక్తి చెంది చర్లతండా పక్కనే ఉన్న ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ లో పడి ఆత్మహత్య చేసుకుంది. చర్లతండాకు చెం దిన గుగులోతు బద్రు రిజర్వాయర్ పక్కనే ఉన్న తన పొలం వద్దకు వెళ్తుండగా రిజర్వాయర్ నీటిపై తేలుతున్న సుక్కమ్మ మృత దేహం కనిపించడంతో తండావాసులకు తెలిపాడు. సుక్కమ్మ కుమారుడు గుగులోతు పరమేష్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదవీ విరమణ పొందుతున్న కార్మికుడిని సత్కరించిన సిహెచ్పి కార్మికులు



**రామగిరి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఓసీపీ వన్ సిహెచ్ ప లో జనరల్ మజ్దూర్గా పనిచేస్తున్న ఏ గోలపు రాములు అనే కార్మికుడు పదవీ విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం సైలో వద్ద తోటి కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ బి. కిషన్ నాయక్ అధ్యక్షత వహించగా ఏ గోలపు రాములు సింగరేణిలో పనిచేస్తున్న సమయంలో అతని సేవలు పనితీరును తోటి కార్మికులు ప్రశంసించారు. ఈ నెలాఖరులో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి అభినందించారు. కిషన్ నాయక్ మాట్లాడుతూ రాములు శేష జీవితం సుఖసంతోషాలతో సాగిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు ఆకుల మల్లయ్య తిరుపతి రెడ్డి బాసుమియా లెక్కల రామకృష్ణ జి ప్రసాదరావు ఎస్ఎంఎస్ ఉపాధ్యక్షులు కొమ్ము మధునయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాకేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది ఈసమావేశంలో పలు ఎజెండా అంశాలగాను ప్రత్యేక అంశాలను మరియు అన్ని వార్డులో చెయ్యవలసిన పనులను చర్చించి పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజీమిన్ సుల్తానా మోబిన్ కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ బాలికల పాఠశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్**

స్వచ్ సర్వేక్షన్ 2024 స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ ప్రభుత్వ జూనియర్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మున్సిపల్ వారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఇట్టి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు చెత్త మరియు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని తమ యొక్క ఇండ్లలో నుండి వెళ్లే తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేసేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అలాగే వారు తినే అటువంటి బిస్కెట్ చాక్లెట్ల కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జమచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని ఇలాంటి విషయాలు విద్యార్థినిలు గమనించాలని అన్నారు అలాగే విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ ప్రభుత్వ బాలికల పాఠశాల సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఖమ్మం పోలీస్ కమిషనరేట్ రిపోర్ట్ చేసిన శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఎస్సైలు...



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో 9 నెలల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది సబ్ ఇన్స్పెక్టర్ అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వివిధ జిల్లాలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించిన ఐదుగురు సబ్- ఇన్స్పెక్టర్లు (సివిల్) ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. మీ తల్లిదండ్రుల అకాంక్షలను నెరవేర్చేలా....అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.

# రేణుక దేవాలయం వద్ద హైమస్ లైట్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు అధ్వర్యంలో స్థానిక ముస్తాబాద్ ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక అభివృద్ధి నిధుల తో నూతన హై మాస్ లైట్ ను. కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం సభ్యులు కలిసి ప్రారంభించారు .దీనికి సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, అరుట్ల మహేష్ రెడ్డిలకు గౌడ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలకు గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లు పంపిణీ కి శ్రీకారం చుట్టింది అని తెలిపారు కల్లు తీసే సమయంలో మోకుల ముడి ఊడిపోవటం, చెట్లు ఎక్కేటప్పుడు జారటంతో కార్మికులు తాటిచెట్ల మీద నుంచి పడి ప్రాణాలు కోల్పోతున్నారని దీంతో గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలకు గురవకుండా సేఫ్టీ కిట్లు ఇవ్వాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు రూ. 12 వేల విలువ కలిగిన కిట్‌ను ప్రభుత్వం ఫ్రీగా దశల వారీగా అందచేస్తుంది అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మున్ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముస్తాబాద్ మండలాన్ని అభివృద్ధి చేస్తామన్నారుహైమాస్ లైట్లను స్థాపించడంతో గౌడ సంఘము సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి , యూత్ అధ్యక్షులు రంజాన్ నరేష్, నసుయ్ ఎన్ ఎస్ యు ఐ మిరు దొడ్డి భాను, ముచ్చర్ల శ్రీనివాస్,దుబ్బాక రాజు,బాలసాని శ్రీనివాస్, పోతారం నవీన్, దాప మహేష్, సోషల్ మీడియా వంశీ గౌడ్, (నయీమ్) నవీన్,గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వరిలో ఎండాకు తెగులు నివారణకు అధికారులు రైతులకు సూచనలు



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలో క్లస్టర్ వారీగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో కలిసి వరి పంట పంట పొలాలను సందర్శించి వరిలో ఎండాకు తెగులుకు నివారణ రూపాయలు సూచించారు యూరియాను మోతాదుకు మించి వాడకూడదని, ఎండాకు తెగులు సోకిన పొలాలకు కాపర్ హైడ్రాక్సి క్లోరైడ్ 400 గ్రాములు ఒక ఎక రానికి ప్లాంటమైసిన్ లేదా స్ట్రెప్ట్ మైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు స్ప్రే చేసినట్లయితే బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ లేదా వరిలో ఎండాకు తెగులు విజయవంతంగా నివారించుకోవచ్చు అని మండల వ్యవసాయ అధి కారి అలివేణి సూచించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు సువర్చల శిరీష కల్పన రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్...




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**

న్యాయం జరగాలంటే సరైన , అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. జిల్లాస్దాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నుండి 40 పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్ , ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్ , ప్యాకింగ్ విభాగంలో, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్?ప్లోజివ్ విభాగాల్లో పోటీలు, ఫొటోగ్రాఫీ, వీడియోగ్రాఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి తెలుసుకొనేందుకు చక్కని అవకాశం తీసుకొని ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్ధాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. సైంటిఫిక్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు.పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీ రవి,సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.



# బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుంది.....

**టార్గెట్ ను మించి సభ్యత్వం జరుగుతుంది. మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి**

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)**



గ్రామాల్లో అభివృద్ధి సాధించాలంటే బీజేపీ తోనే సాధ్యమవుతుందని మాజీ మంత్రి, బీజేపీ సభ్యత్వ నమోదు నియోజకవర్గం పర్యవేక్షకులు ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రేణికుంట గ్రామంలో ఆయన పర్యటన చేసారు. బూత్ ల వారిగా జరుగుతున్న సభ్యత్వ నమోదు ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యం లోనే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందుతున్నాయనేది ప్రజలే చెబుతున్నారని అన్నారు.ఇలాంటి పరిపాలన కేవలం బీజేపీ కే సాధ్యమని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రజలు బీజేపీ నే ఆదరిస్తారని అన్నారు.అందుకే జాతీయ పార్టీ ఇచ్చిన టార్గెట్ ను మించి సభ్యత్వం నమోదు జరుగుతున్నదని పేర్కొన్నారు.పెద్ద ఎత్తున, మహిళలు, యువత, కార్మిక, కర్షక రంగాలకు చెందిన వారు సభ్యత్వం తీసుకుంటారని అన్నారు.ప్రతీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేయించాలని సూచించారు.సభ్యత్వ నమోదు మండల సహ ప్రముఖ్ గడ్డం అరుణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు, జంగ సునీల్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం, కాల్వ శ్రీనివాస్, బండి స్వామి, బీరం కొండాల్ రెడ్డి, ఉప్పులేటి జీవన్, మారం శివ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలి

**గత 3 నెలలుగా గణనీయంగా మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు**

**జిల్లా ఆసుపత్రిని 150 పడకల విస్తరించేందుకు కృషి చేస్తున్నాం.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**జిల్లా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు, వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు తెలిపారు.బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు పెద్దపల్లి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, పోలీస్ ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు, చిన్న పిల్లల వైద్య విభాగాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నేడు బుధవారం రోజున ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని గౌరవ ఎమ్మెల్యే గారు కోరారు. జిల్లా ఆసుపత్రిలో పోలీసు ఔట్ పోస్టు, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. గత 3 నెలలుగా జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పనితీరు గణనీయంగా మెరుగైందని, ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శక్తుల చికిత్సలు, ఓపి సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా పరీక్షల నిర్వహణ వంటివి పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం బలపడుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఎంసిహెచ్ లో గర్భిణుల కోసం టిఫా స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలో సంక్లిష్టమైన క్షత్రియ చికిత్సలు చేయడానికి సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నారని, దంతాలకు కావిటి ఫీలింగ్, రూట్ కెనాల్ సర్జరీ నిర్వహణ జరుగుతుందని, కంటి శస్త్ర చికిత్సల పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించే దిశగా వైద్యులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రికి పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలోని పేషెంట్లకు మెరుగైన చికిత్సను అందించాలని అలాగే ఆసుపత్రిలో పరిశుభ్రత విషయంలో జాగ్రత్తలు వహించాలని ఆసుపత్రి సుపరిడెంట్ శ్రీధర్ గారికి ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత వైద్య అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓగా బాధ్యతలు

**నల్గొండ/అడవిదేవులపల్లి /సెప్టెంబర్ 25/ అక్షరం టౌన్ న్యూస్**

అడవిదేవులపల్లి మండలం నూతన ఎంఈఓగా రమావత్ వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. అడవిదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలుగా విధులు నిర్వహిస్తూ, మండలానికి వచ్చిన అనతి కాలంలో పదోన్నతి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంఈఓ రామావత్ వరలక్ష్మిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు,ఉమా శంకర్,జీ వరలక్ష్మి, సూర్యకాంతం,విద్య శంకర్ నాయక్,ఏ శ్రీను,లోక్య, రాజలక్ష్మి,శోభ,మునీశ్వరి పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా సమర్పణ దివాస్ లో భాగంగా సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ )**

బిజెపి సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల బీజేపీ సభ్యత్వ నమోదు కన్వీనర్ మల్లారపు రెడ్డి ఆధ్వర్యంలో స మర్పణ దివాస్ లోభాగంగా ముందుగా దిన్ దయల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతు బీజేపీ తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరూ బిజేపి కి అండగా నిలవాలని పేర్కొన్నారు..ఈ సందర్భంగా జిల్లా లోని బూత్ స్థాయి లో ప్రతీ ఒక్కరూ తమ స్వంత బూత్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని . బూత్ ల వారీగా 300 సభ్యత్వాలకు తగ్గకుండా నమోదు చేయాలని కోరారు .. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ రెడ్డి, మీసా శంకర్, దీటి సత్తయ్య, ఓరుగంటి సత్యం, పప్పుల శ్రీకాంత్,మెంగని మహేందర్,ఎదునూరిగోపీ, మీసా శ్రీను, బాలు పాల్గొన్నారు..

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ )**

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని బూత్ లలో ఘనంగా నిర్వహించారు. నామపూర్ గ్రామం లో పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి ముస్తాబాద్ భాజపా మండల అధ్యక్షుడు మెరుగు ఆంజగౌడ్ పూల మాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయాల్? చిన్నప్పటి నుంచి దేశం కోసం సేవ చేయాలనే తపనతో.. తనకు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేశారని తెలిపారు. జీవితాంతం ప్రజాసేవకు అంకితమైన గొప్ప నేత అని ఆంజగౌడ్ కొనియాడారు అంతోద్యయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన మార్గదర్శకుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని, ఆయన భవిష్యత్ ?తరాలకు ఆయన ఓ దిక్సూచి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మెరుగు అంజా గౌడ్ చికోటి శేఖర్ తాడేపు రఘుపతి పరుశరాములు మెంట్ల రాజిరెడ్డి నర్సింగ్ యాదవ్ సాయి కిరణ్ పాల్గొన్నారు

## అభయహస్తం లబ్ధిదారుల ఎంపిక ధ్రువపత్రాలు అందించిన.. కౌన్సిలర్ మాదినేని సునీత



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో ఒకటైన 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ధ్రువపత్రాలను వార్డులోని లబ్ధిదారులకు బుధవారం అందించారు.పథకం లక్ష్యాన్ని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకె ఎల్పీజీ సిలిండర్ ను అందించాలని లక్ష్యంతో మహాలక్ష్మి పదకం అమలు చేస్తుందని ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారిత ముఖ్యంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్య రహిత వంట మాధ్యమా నందించడం ఈ పథకం ముఖ్య లక్షణం అని మాదినేని సునీత తెలిపారు. సబ్సిడీ మొత్తం నగదు (డిబిటి) ఆధారిత ఆన్లైన్ బదిలీ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతుందని సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ చేయడంలో జాప్యం జరిగితే 1967 లేదా 180042500333 ఫోన్ నెంబర్ సంప్రదించాలని లబ్ధిదారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాధికారిగా ఎస్ మహేష్




**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలో నూతనంగా మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ మహేష్ ని పి అర్ టి యు టి ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎం ఇ ఓ. మాట్లాడుతూ విద్యార్థుల. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి అర్ టి యు. మండల అధ్యక్షులు ముంజాల హరికృష్ణ. నవీన్. పి జి ఎచ్ ఎం లు. ఎల్ ఎఫ్ ఎచ్ ఎం లు. కాంప్లెక్స్ ఎచ్ ఎం లు. కె జి బి వి. ఎస్ ఓ. శ్రీదేవి. ఏ. సంధ్యారాణి. ఎమ్మార్సీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్పీ భూమిని ఆక్రమించిన పేదలు..

**పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**.సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్.**



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు, కాల్విస్థలాలు, ఎన్ఎస్పీ కాలువల భూములను గుర్తించి పేదలకు ఇండ్ల పట్టాలి ఇవ్వాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఎన్ఎస్పి సాగర్ కాలువ స్థలాన్ని ఇండ్లు లేని పేద ప్రజలు ఆక్రమించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ కాలువ ప్రాంతాన్ని భూక్యా వీరభద్రం సందర్శించి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్కరికీ కూడ ఇండ్ల స్థలాలు ఇవ్వాలేదని అన్నారు. దీర్ఘకాలికంగా వైరా మున్సిపాలిటీలో ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం వలన ఒకే ఇంట్లో మూడు, నాలుగు కుటుంబాలు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కాల్లి స్థలాలను గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రకృతి వనం పేరుతో ఎన్ఎస్పీ భూముల్లో మొక్కలు నాటి గాలికి వదిలేశారని, నాటిన మొక్కలను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పుడైనా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి శాంతినగర్ లోని ఎన్ఎస్పి భూములను, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో పేదలతో గుడిసెలు వేయించి ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, స్థానిక ప్రజలు గుగులోత్ దుర్గా భాను, తేజావత్ రవి, బాణోత్ వెంకటేష్, గుగులోత్ లల్లి, ధారావత్ శారద, రాద తదితరులు పాల్గొన్నారు.

# లాభాపేక్ష లేకుండా జనరిక్ మందులు పంపిణీ...

**ఖమ్మం మెడికల్ హబ్ లో బివికె - వివిసి మరో ముందడుగు...ట్రస్ట్ ల ఆధ్వర్యంలో త్వరలో ప్రజలకు మరింత చేరువగా మెడికల్ సేవలు...**






**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా, నాణ్యత కలిగిన జనరిక్ మెడిసిన్స్ ను పంపిణీ చేయడానికి మాత్రమే మెడికల్ షాపు ప్రారంభం చేస్తున్నట్లు వివిసి ,బివికె ట్రస్ట్ ల ఛైర్మన్ లు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.వివిసి వంకాయలపాటి వీరయ్య చౌదరి, బివికె (బోడేపూడి వెంకటేశ్వరరావు కేంద్రం) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వైరా రోడ్ డాక్టర్ సత్యనారాయణ హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన జనరిక్ మందుల షాపు ను వంకాయలపాటి ద్రౌపది, రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షణ కోసం, శరీరంపై ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా , లాభాపేక్షణ లేకుండా తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన ముందులు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా జనరిక్ మందుల షాపు ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురు ట్రస్ట్ ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో పలువురు చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులు కూడా అంత్యక్రియలకు వెనకాడితే వైరాతమ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయడంలో, ఆపద సమయంలో ప్రజలకు నిజాయితీగా, చిత్తశుద్ధితో సేవా కార్యక్రమాలు పలు నిర్వహించామని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో తాగునీరు సమస్య వచ్చినప్పుడు పెద్ద ఎత్తున వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. పేద ప్రజలు , మిడిల్ క్లాస్ ఏరియాలో అనేక మెడికల్ క్యాంపులు పెట్టి లక్షలు విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. బివికె, వివిసి ఆధ్వర్యంలో త్వరలో ఖమ్మం నగరంలో పేద, మధ్యతరగతి ప్రజలకు పూర్తి స్థాయిలో మరింతగా నిరంతరం వైద్య సేవలు కొనసాగించడం కోసం ఒక కార్యక్రమం తీసుకోబోతున్నట్లు తెలిపారు . రాబోయే కాలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్యం సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు , వై విక్రమ్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, బాబ్జి, సిపిఎం పార్టీ నాయకులు నాయకులు వై శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్, ఎం. సుబ్బారావు, మాదినేని రమేష్, ఎం ఏ జబ్బర్, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, శివనారాయణ, బండారు యాకయ్య, మీరా సాహిబ్, ఆర్ ప్రకాష్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు మరొకరికి పది సంవత్సరాల జైలు శిక్ష

**నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు శిక్షల తోనే సమాజం లో మార్పు -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ )**



జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదని , శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుంది అని రాజన్న సిరిసిల్ల .జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు ,వ్యక్తి హత్యకు కారణమైన ఇద్దరు నింధితులలో ఒకరికి జీవిత ఖైదు, 2500 రూపాయల జరిమానా, మరొ వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత బుధవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వివరాల మేరకు%ొ%ముస్తాబాద్ గ్రామానికి చెందిన పండుగ రాజం అనే వ్యక్తికి తన అక్క అయిన పండుగ మరియమ్మ కి ఆస్తుల పంపకాల గురించి గొడవలు జరుగుతుండేవి ఈ క్రమం లో తేది 01-09-2020 రోజున పండుగ మరియమ్మ, ఆమె కుమారుడైన పండుగ మల్లేశం లు పండుగ రాజం ను చంపాలనే ఉద్దేశంతో గొడ్డలితో నరికి చంపారు . ఈ సంఘటనపై అప్పటి సిరిసిల్ల రూరల్ సిఐ సర్వర్ కేసు నమోదు చేసి పండుగ మరియమ్మ, పండుగ మల్లేశం ను రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు మానిటరింగ్ ఎస్ ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నవీన్,దేవేందర్,సిమ్స్ సి.ఎం, స్ కానిస్టేబుల్ నరేందర్ లు కోర్టులో 15 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందుతురాలు పండుగ మరియమ్మ కి పది సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 2500 రూపాయల జరిమానా, మరొక నింధితుడైన పండుగ మల్లేశం కు జీవిత ఖైదు జైలు శిక్ష తో , 2500 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ నర్సింగారావు కోర్టు కానిస్టేబుల్ నవీన్, దేవేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆరు గ్యారంటీలు అమల్లో పేదలకు వర్తించే పథకాలకు అమలు ప్రాదాన్యత ఇవ్వాలి..

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్)**




వైరా:- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారంటీలు అమల్లో పేదలకు వర్తించే పథకాలకు అమలు ప్రాదాన్యత ఇవ్వాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.బుధవారం వైరా మండలం రెబ్బావరం లో జరిగిన సిపిఎం గ్రామ మహాసభలు ప్రారంభం సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు వ్యవసాయ కూలీలు కు అందించే 12 వేల రూపాయలు పథకం, గృహ నిర్మాణ పథకం , వితంతువులు, వృద్ధులు,వికలాంగులు పించన్లు మంజూరు, పెంపుదల ఉసలేదని అన్నారు, డబుల్ బెడ్ రూం నిర్మాణం లో దళిత బంధు,ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసిఆర్ ప్రభుత్వం ను ఎన్నికల్లో ఓడించారు అని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాదాన్యత ఇవ్వడం లేదు అన్నారు, రైతు భరోసా ఖరీఫ్ సీజన్ ముగింపు కు కూడా విడుదల చేయలేదని అన్నారు, రైతులు ఉద్యమం మేరకు రుణమాఫీ పూర్తి చేశాం అని ప్రకటించిన ప్రభుత్వం, నాలుగు, ఐదు విడతల్లో మిగిలిన రుణమాఫీ చేస్తామని ప్రకటించడం జరిగింది అని అన్నారు, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి కొనసాగించాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు,సినీయర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్, శాఖ కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు, సామినేని బాబు రావు,శివాజీ, రామకృష్ణ, ఉసేన్ బీ, సతీష్,సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన బొలిశెట్టి నరసింహారావు....



**భద్రాద్రికొత్తగూడెం,పిన పాక, సెప్టెంబర్25(అక్షరం న్యూస్):**

పినపాక మండల సీనియర్ బీసీ నాయకులు బొలిశెట్టి నరసింహారావు బుధవారం హైదరాబాదులో గాంధీభవన్ లో తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఎంతో నిబద్దత తో పనిచేసే ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని పేదల పక్షాన నిలబడే గొప్ప మహెూన్నతమైన నాయకుడు అని అని ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం అనుక్షణం పోరాడే తపనతో తన జీవితంలో ఎన్నో పదవులను కోల్పోయినా కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన గొప్ప వ్యక్తి అని ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ఎంతో సంతోషకరంగా ఉందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పక్షాన నిలబడే పార్టీ అని పేదల అభ్యున్నతికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సముచితమైన స్థానం కల్పించే పార్టీ అని అగ్రవర్ణ సమాజం సైతం పక్కనపెట్టి ఒక బీసీ సామాజిక వర్గానికి ఎంత గొప్ప పదవికట్ట పెట్టాంటం యావత్ తెలంగాణ ప్రజలు హర్షించదగ్గ విషయం అన్నారు. తాను కష్టపడి పనిచేసిన పార్టీని నమ్ముకుని అంచలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి స్థాయికి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో ఎన్నో గొప్ప ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా పీసీసీ వార్ రూమ్ ఇన్చార్జి బొలిశెట్టి భాస్కర్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ వ్యక్తిత్వం చాలా గొప్పదని సామాజిక దృక్పథం కలిగిన గొప్ప వ్యక్తిని అట్టడుగు వర్గాల అభ్యుదయకి పాటుపడే కార్యక్రమంలో తాను ఎప్పుడూ ముందుంటాడని తాను కష్టపడిన కష్టాన్ని చూసి ఈరోజు కాంగ్రెస్ పార్టీ తనకు పిసిసి అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ఎంతో ఆనందంగా ఉందని సోనీయమ్మ నాయకత్వం రాహుల్ గాంధీ సారథ్యంలో మీరు ఇంకా ముందుకు పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు అభిమానులు పాల్గొన్నారు.



# మూసీ ఆక్రమణలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు.దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు. రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు.ాబఫర్ జోన్‌కు సంబంధించి భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని దాన కిషోర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఆ తరువాత మాత్రమే భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని దాన కిషోర్ తెలిపారు. మూసీ పరిధిలోని నిర్వాసితులు అనవసరమైన అపోహలకు లోను కావొద్దని, అర్హులందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు.

## త్వరలోనే రైతు భరోసా, పంట నష్ట పరిహారం



మెదక్: – (అక్షరంన్యూస్)

రైతులకు మంత్రి కొండా సురేఖ తీపి కబురు చెప్పారు. త్వరలోనే రైతు భరోసా, వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్?లో ఇవాళ (సెప్టెంబర్ 25) అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. జీలుగ విత్తనాలు రైతులందరికి అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఎరువుల కొరత ఉందని హరీష్ రావు తమ దృష్టికి తీసుకొచ్చారని.. వెంటనే చర్యలు తీసుకుని ఎరువుల కొరత లేకుండా స్టాక్ పెట్టాలని అధికారాలను ఆదేశించారు.
ాఫసల్ బీమా విషయంలో కేంద్రం నుండి నిధులు వచ్చేలా స్థానిక బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చొరవ చూపాలని కోరారు. హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు క్వింటాకు రూ.500 చొప్పున ఈ సీజన్ నుండే ఇస్తామని తెలిపారు. చేప పిల్లలు ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించి.. వారి చేత చేప ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయించాలన్నారు. గృహ లక్ష్మీ పథకంలో ఆలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్పంచ్?లు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తెలుసుకుందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# హరియాణాలో భాజపాకు మద్దతు పెరుగుతోంది



చండీగఢ్: హరియాణో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ(భాజపా)కు ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు.దీంతో కాంగ్రెస్‌కు ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా..బంధుప్రీతి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి పురుడుపోసుకుందని దుయ్యబట్టారు. ఆ పార్టీ హరియాణాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందని మండిపడ్డారు.ప్రస్తుతం భాజపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని ప్రధాని పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితులు, పేదల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు.మోదీ చిత్రంతో చిన్నారి:ాఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో ఓ బాలుడు తాను గీసిన మోదీ చిత్రాన్ని చూపుతుండటం ఆయన గమనించారు. తన చిరునామా రాసి, ఆ చిత్రాన్ని భద్రతా సిబ్బందికి అందించాలని బాలుడిని కోరారు.ప్రధాని మోదీపై కాంగ్రెస్ మండిపాటు..కాగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ (%ఝుఱతీఝఎ ఝఎవంష్ట%) ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతులకు భాజపా ద్రోహం చేసిందని..వారు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నించారు. రైతుల డిమాండ్లు తీరుస్తామని హామీ ఇచ్చిన భాజపా నేతలు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారంటూ దుయ్యబట్టారు. మోదీ సర్కార్‌పై హరియాణా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు.90 అసెంబ్లీ స్థానాలున్న హరియాణా శాసనసభకు అక్టోబర్ 5న పోలింగ్ జరగనుండగా..జమ్మూకశ్మీర్‌తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

## కులగణన చేయకుంటే నేను రిస్క్‌లో పడతా: పీసీసీ మహేష్ కుమార్

హైదరాబాద్ –(అక్షరంన్యూస్)



రాష్ట్రంలో కులగణన జరగకుంటే అసలు ఎన్నికలు కూడా జరగవని.. కులగణన కోసం అసెంబ్లీలో బిల్లు కూడా పెట్టామని టీపీసీసీ మహేష్ కుమార్ అన్నారు. మరో నాలుగైదు రోజుల్లో కులగణనకు సంబంధించిన విధివిధానాలు రావొచ్చని, కులగణనపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని వివరించారు.కులగణన చేయకపోతే టీపీసీసీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రేవంత్ కు చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరికీ దక్కాల్సిన వాటా వారికి దక్కాలనే కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని మహేష్ తెలిపారు.దేశంలో కులాలు ఉన్నంత వరకు రిజర్వేషన్లు ఉంటాయని మల్లాకార్జున్ ఖర్గే చెప్పారని గుర్తు చేశారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కులగనన కార్యక్రమాన్ని బేగంపేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిపిపిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, బీసీ వెల్ఫేర్ నేషనల్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరైయారు.కులగణనకు సీఎం రేవంత్ ఒప్పుకున్నారని సమావేశంలో టీపీసీసీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ మాట చెప్పగానే బీఆర్ఎస్ వాళ్లు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. %=ూ% చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్స్ తీసేస్తామని చెప్పారు.. కానీ ఇప్పుడు బీజేపీ మాట మార్చిందని టీపీసీసీ ప్రెసిడెంట్ చెప్పారు. రాహుల్ గాంధీని చూసి బీజేపీ భయపడుతుంది.. అందుకే రిజర్వేషన్స్ పై మాట మార్చారు. బీజేపీ కులగణన వ్యతిరేకిస్తుంది. బీసీ ప్రధానిగా ఉన్నాడని బిజెపి చెప్తుంది. దాని వల్ల ఏ బీసీకి న్యాయం జరిగిందని ఆయన ప్రశ్నించారు. అంబానీ, అదానీ ఆస్తులు ఎలా పెరిగాయి, వాళ్లు ఏ వర్గం, ఎవరి అండతో వాళ్లు అన్ని ఆస్తులు సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

# ‘మూసీ’ పేరుతో వేల కోట్ల స్కాం..

### టెండర్లను పాకిస్తాన్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ –(అక్షరంన్యూస్)



మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్ల స్కాం జరుగుతోందని మాజీ మంత్రి కేటీఆర్?ఆరోపించారు. మూసీ నదిని కొత్తగా శుద్ధి చేయాల్సిన అవసరం లేదని, గత బీఆర్ఎస్?హయాంలో కట్టిన ఎస్టీపీలను వాడుకుంటే సరిపోతుందన్నారు.మూసీ టెండర్లను పాకిస్తాన్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ చేస్తున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్?బృందంతో కలిసి హైదరాబాద్ ఫతేనగర్?బ్రిడ్జి వద్ద ఎస్టీటీని పరిశీలించిన అనంతరం కేటీఆర్?మీడియాతో మాట్లాడారు. ‘మా హయాంలో 4 వేల కోట్లతో జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 31ఎస్టీపీలు నిర్మించాం. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదు. మూసీ శుద్ధి వెనుక ప్రభుత్వ అసలు ఉద్దేశం వేరే ఉంది. హైడ్రా కూల్చివేతలపై కాంగ్రెస్ నేతలకు ఒక న్యాయం.. పేదలకు మరొక న్యాయమా? పబ్లిక్ సిటీ స్టంట్లతో రేవంత్ ఎక్కువ కాలం ప్రభుత్వాన్ని నడపలేరు’ అని అన్నారు.

# నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి



హైదరాబాద్ – (అక్షరంన్యూస్)

నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి మరో భారీ గుడ్ న్యూస్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 35 వేల ఉద్యోగాలు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని..త్వరలోనే మరో 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. ఇవాళ (సెప్టెంబర్ 25) హైదరాబాద్?లో జరిగిన బీఎఫ్ఎస్ఐ స్కిల్ ట్రైనింగ్? కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని.. విద్యార్థులంతా రోడ్డున పడ్డారని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను గుర్తించామని.. అన్ని శాఖల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నిరుద్యోగ తీవ్రతను గుర్తించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వెబ్ సైట్లో 30 లక్షల మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారని కానీ రాష్ట్రంలో 50 నుండి 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వెల్లడించారు. ఉద్యోగాల భర్తీని బాధ్యతగా తీసుకుని ఆచరణలో పెడుతున్నామని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ తీరు వల రాష్ట్రంలో పదేళ్ల తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఫైర్ అయ్యారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిన నిరుద్యోగ సమస్య మొత్తం తీరదన్నారు. ప్రైవేట్ సెక్టార్ల కూడా యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టిపెట్టామని చెప్పారు. ప్రస్తుతం పరిశ్రమలు, నిరుద్యోగులకు మధ్య గ్యాప్ ఉందని.. ఇండస్ట్రీ పెద్దలను పిలిచి వారి అవసరాలు తెలుసకున్నామని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని వివరించారు.ాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్శిటీ ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగాల లేక ఒత్తిడిలో యువత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు బానిస అవుతోందని.. డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటుకున్నాని తెలిపారు.నిరుద్యోగ యువత డిమాండ్–సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి: సీఎం రేవంత్మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.“2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్–సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి” అని రేవంత్‌రెడ్డి అన్నారు. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం..“ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయి” అని సీఎం అన్నారు.

# జొమాటోలో పెద్ద ఆర్డర్లకు ప్రత్యేక ఫ్లీట్

దిల్లీ: ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. పార్టీలు, చిన్నచిన్న ఈవెంట్లకు ఫుడ్ డెలివరీ చేసేందుకు ప్రత్యేక ఫ్లీట్‌ను ప్రారంభించింది. ఇకపై ఎలక్ట్రిక్ వాహనాల్లో ఈ ఆర్డర్‌ను డెలివరీ చేయనుంది. ఈమేరకు కంపెనీ సీఈఓ దీపిందర్ గోయెల్ కొత్త సేవల వివరాలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశంలోనే తొలిసారిగా లార్జ్ ఆర్డర్ ఫ్లీట్‌ను ప్రారంభించినట్లు దీపిందర్ గోయల్ తెలిపారు. 50 మంది వరకు స్నేహితులు/ కుటుంబసభ్యులతో నిర్వహించుకునే పార్టీలు/ ఈవెంట్లకు ఈ ఫ్లీట్ ద్వారా ఫుడ్ డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. ఇంతకుముందు పెద్దపెద్ద ఆర్డర్లు తీసుకున్నప్పటికీ.. రెగ్యులర్ ఫ్లీట్ డెలివరీ పార్టనర్లే అందించేవారని చెప్పారు. దీనివల్ల కస్టమర్ల అనుభవం తాము ఆశించిన స్థాయిలో ఉండేది కాదన్నారు. ఈ కొత్త వాహనాలు ఆ సమస్యకు చెక్ పెట్టనున్నాయని చెప్పారు. ఈ వాహనాలను ఇంకా మెరుగుపరచాల్సి ఉందని గోయల్ తెలిపారు. కూలింగ్ కంపార్ట్‌మెంట్లు, టెంపరేచర్‌ను సెట్ చేసుకునేందుకు వీలుగా హాట్ బాక్సులు వంటివి ఏర్పాటుచేయాల్సి ఉందన్నారు. కస్టమర్లు కోరుకున్నట్లుగా ఆహారాన్ని అందించాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. గత నెల వెజిటేరియన్ ఫుడ్ డెలివరీకి ప్రత్యేకంగా 'వెజ్ ఫ్లీట్'ను జొమాటో లాంచ్ చేసింది. తొలుత వీరికి డ్రెస్ కోడ్ నిర్ణయించింది. సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శల నేపథ్యంలో డ్రెస్ కోడ్‌ను తొలగించింది.




# నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 22,186




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు భారత్‌పై ప్రభావం చూపుతున్నాయి. ఉదయం 9:27 గంటల సమయంలో సెన్సెక్స్ 335 పాయింట్లు నష్టపోయి 73,063 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 86 పాయింట్లు కుంగి 22,186 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.52 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్‌-30 సూచీలో ఎం అండ్ ఎం, టైటన్, నెస్లే ఇండియా, మారుతీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్ షేర్లు అత్యధికంగా నష్టపోతున్న జాబితాలో ఉన్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు ప్రతికూలంగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్‌-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్య ంలో ప్రపంచ మార్కెట్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 90.61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' సోమవారం నికరంగా రూ.3,268 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' రూ.4,762.93 కోట్ల స్టాక్స్‌ను కొనుగోలు చేశారు.

# బిజినెస్

## 'ఎక్స్'లో పోస్ట్ పెట్టాలంటే చెల్లించాల్సిందే..!



సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టులకు ఛార్జ్ చేయడానికి ఎలాన్ మస్క్ సిద్ధమయ్యారు. ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌లో కొత్త యూజర్లు చేసే పోస్ట్‌కు చిన్న మొత్తంలో ఫీజు చెల్లించాల్సి రావొచ్చని బిలియనీర్ వెల్లడించారు. 'బాట్స్' సమస్యను నివారణకు ఇది తప్పకపోవచ్చని సంకేతమిచ్చారు. 'ఎక్స్ డైలీ న్యూస్' ఖాతా నుంచి వచ్చిన ఓ ప్రశ్నకు బదులిస్తూ మస్క్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. బాట్‌ల సమస్య నివారణ కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న కృత్రిమ మేధ విధానాలు సమర్థంగా పనిచేయట్లేదని తెలిపారు. 'క్యాప్చా' వంటి పరీక్షలను చాలా సులువుగా అధిగమించగలుగుతున్నాయని చెప్పారు. కొత్త యూజర్లు ఫీజు చెల్లించకపోయినా ఎక్స్‌లో పోస్ట్ చేసేందుకూ అవకాశం ఇస్తామని మరొకరు అడిగిన ప్రశ్నకు మస్క్ బదులిచ్చారు. కానీ, అకౌంట్ క్రియేట్ చేసుకున్న తర్వాత కనీసం మూడు నెలలు వేచి చూడాలన్నారు. ఈ కొత్త విధానం ఎప్పుడు అమల్లోకి వస్తుందనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. అక్టోబర్‌లోనే 'ఎక్స్ సపోర్ట్' దీనిపై అప్‌డేట్ ఇచ్చింది. న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్‌లో కొత్త ఖాతాలకు ఏడాదికి డాలర్ ఛార్జీ వసూలు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ ప్రాంతాలకు చెందిన కొత్త యూజర్లు ఎక్స్‌లో పోస్ట్‌ను చూడగలరు. కానీ, రిప్లై, రీపోస్ట్, కొత్త పోస్ట్ రాయడం వంటి ఆప్షన్లు మాత్రం ఉండవు. దీన్నే ఇప్పుడు ఇతర ప్రాంతాలకూ విస్తరించే యోచనలో మస్క్ ఉన్నారు.

# కాకరకాయ పేరు చెప్పగానే చాలామంది విసుక్కుంటారు




చేదుగా ఉండడం వల్ల వాటిని తినేందుకు ఇష్టపడరు. కానీ ఇందులో శరీరానికి కావాల్సిన చాలా రకాల పోషక విలువలు లభిస్తాయి. కాబట్టి వాటిని తినడం వల్ల శరీరానికి కాపర్, విటమిన్ బి, ఆమ్లాలు, అసంతృప్తి కొవ్వులు లభిస్తాయి. ముఖ్యంగా కాకరకాయలను చలికాలంలో ఆహారంలో ఎక్కువగా వినియోగిస్తే వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ వైరల్, యాంటీ బయోటెక్ గుణాలు అంటువ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడేందుకు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి చలికాలంలో ఎక్కువగా ఆహారంలో కాకరకాయలు వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కాకరకాయ ప్రయోజనాలు:**

1. వాతావరణంలో మార్పుల కారణంగా శరీరంలో కూడా మార్పులు సంభవించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా మధుమేహంతో బాధపడుతున్న వారికి వాతావరణంలో తేమ కారణంగా షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఈ సీజన్ లో వీరు తప్పకుండా శరీరంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. షుగర్ లెవెల్స్ నియంత్రించుకోవడానికి కాకరతో తయారుచేసిన రసాన్ని తీసుకోవాలి. ఇలా చలికాలంలో క్రమం తప్పకుండా ఈ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలోని చక్కెర పరిమాణాలు సులభంగా తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలోని ఐరన్ లోపం కూడా దూరమవుతుంది. 2. వివిధ ఆహార పలవాట్ల వల్ల చాలామందిలో చెడు కొలస్ట్రాల్ విచ్చలవిడిగా పెరిగిపోతోంది. దీని కారణంగా ఊబకాయం జీర్ణక్రియ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంకొందరిలో కాలేయం కూడా దెబ్బతింటోంది. అయితే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టడానికి కాకర రసం సహాయప డుతుంది. ఇందులో ఉండే గుణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచి పై వ్యాధుల నుంచి సులభంగా ఉపశమనం కలిగిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో వచ్చే అంటూ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. 3. చలికాలంలో వాతావరణంలో తేమ పరిమాణాల్లో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. చర్మం పొడిబారడం ఇతర అంటూ వ్యాధులు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ క్రమంలో ఎన్ని జాగ్రత్తలు పాటించిన వాటి భారీనా పడక తప్పదు. కాబట్టి జాగ్రత్తలు పాటిస్తూనే ఇంటి చిట్కాల నుంచి ఉపశమనం పొందడం చాలా మంచిది. అంటువ్యాధులు, చర్మ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి కాకర రసం కీలకపాత్ర పోషిస్తుంది. ఇది దెబ్బతిన్న చర్మాన్ని కూడా రిపేర్ చేయడానికి సహాయపడుతుంది.

# ఫ్రీజర్ లో పెట్టకూడని ముఖ్యమైన వస్తువులు ఇవే..!!




మర్చిపోయి కూడా పెట్టొద్దు..

మనలో చాలా మంది కావాల్సిన ఆహారపదార్థలు, వస్తువులు చౌకగా లభిస్తున్నాయంటే.. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటారు. అయితే, కరోనా అనంతర కాలంలో చాలా మందిలో ఇలా కొనుగోలు, నిల్వ చేసే అలవాటు పెరిగింది. దీని ప్రకారం, వివిధ కంపెనీలు పెద్ద నిల్వ స్థలంతో ఫ్రిజ్ ఫ్రీజర్‌లను తయారు చేసి సరఫరా చేస్తున్నాయి. దీని వల్ల జనాలు కూడా కావాల్సినవన్నీ ఎక్కువ మొత్తంలో కొని ఫ్రీజర్ పెట్టేసుకుంటుంటారు. అయితే, ఫ్రీజర్ లో ఏ వస్తువులు పెట్టాలి, ఏది పెట్టకూడదు అనే విషయంలో చాలా మందికి స్పష్టత రావడం లేదు. కాబట్టి ఫ్రీజర్‌లో నిల్వ చేయగల ఉత్పత్తుల గురించి వివరంగా తెలుసుకుందాం..పాల ఉత్పత్తులు..మన ఇళ్లలో పాలను లీటర్లలో కొంటాం. కానీ చాలా మంది దీనిని ఫ్రీజర్ దిగువన ఉన్న ట్రేలో ఉంచుతారు. కానీ అది ఫ్రీజర్ క్రింద ఉన్నందున, పాలు, పాల ఉత్పత్తులు సులభంగా స్తంభింపజేస్తాయి. వీటిని తింటే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి వాటిని ఎక్కువ సమయం ఫ్రీజర్‌లో ఉంచకుండా చూసుకోండి.

పండ్లు ..ఫ్రిజ్‌లో పండ్లను ఎప్పుడూ నిల్వ చేయవద్దు. అలాగే, ఫ్రీజర్ దగ్గర ట్రేలో పెట్టకూడదు. అవి మంచులో గడ్డకట్టినట్లయితే, పండ్ల నుండి మనకు లభించాల్సిన పోషకాలు ఏవీ లభించవు. అదేవిధంగా, పండు పై భాగాల రుచి కూడా మారుతుంది. ఎండుద్రాక్ష, అంజీర్, నారింజ మొదలైనవి కావాలనుకుంటే ఫ్రీజర్‌లో ఉంచవచ్చు. సాస్..నేడు వివిధ భారతీయ వంటకాల్లో సాస్‌లు వ్యాపించాయి. టొమాటో సాస్, చిల్లీ సాస్ లేకుండా వంట పూర్తి కాదు. అందుకే సాస్ బాటిల్ కొని ఫ్రిజ్ లో భద్రపరచడం చాలామందికి అలవాటు. కానీ, సాస్‌లను శీతలీకరించడం వల్ల వాటి షెల్ఫ్ జీవితాన్ని పొడిగించదు. కాబట్టి ఫ్రీజర్‌లో ఉంచడం వల్ల ప్రయోజనం ఉండదు. బహుశా అంతకు మించి ఫ్రీజర్ లో పెడితే ఆ మిక్స్‌డ్ పదార్థాలు విడిపోయి ఆరోగ్యానికి ప్రమాదంగా మారే అవకాశం ఉంది. పాకెట్ వస్తువులు..బ్యాగ్డ్ కాఫీ, నూడుల్స్ వంటి ఆహారాలను ఎప్పుడూ ఫ్రీజర్‌లో ఉంచకూడదు. కాఫీ పొడి ప్యాకెట్‌ను ఫ్రీజర్‌లో ఉంచడం వల్ల దాని రుచి మారుతుంది. వాసన ఉండదు. మీరు ఇన్‌స్టంట్ కాఫీ పౌడర్‌లో వేస్తే, అది చాలా చిన్నది. ఇది ఘనీభవిస్తుంది. గడ్డకట్టుకుపోతుంది.. పనికిరాకుండా పోతుంది. అదేవిధంగా ఫ్రీజర్‌లో ఉంచిన నూడిల్స్ ఉత్పత్తులు చల్లబడి మృదువుగా మారుతాయి. దాన్ని కూడా ఉపయోగించలేరు. ధాన్యాలు..కొంతమంది ఫ్రైజ్‌లో వేయించిన పదార్థాలు, తృణధాన్యాలు ఉంచడం మనం చూశాం. కాబట్టి ప్రమాదం లేనప్పటికీ, ఆ పదార్థాల కరకరలాడే రుచి పూర్తిగా పోతుంది. అలాగే ఫ్రీజర్ లో నుంచి బయటకు తీసిన వెంటనే ఉడికించకూడదు. పదార్థాలు గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత వండడానికి, తినడానికి ఉపయోగించాలి. పైన పేర్కొన్న వస్తువులే కాకుండా, ఫ్రీజర్‌లో ఉంచే వస్తువులు ఇక్కడ ఉన్నాయి.

# ప్రాథమిక వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం/ దుమ్ముగూడెం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ :** దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామంలో ప్రాథమిక వైద్య శిబిరాన్ని సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ హాస్పిటల్లోని డాక్టర్లతో మాట్లాడి పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందే విధంగా చుడాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే డాక్టర్లను కలిసి సమస్యకు తగ్గ వైద్యం చేయించుకోవాలని తెలియజేశారు. వైద్యం పరంగా నిత్యం ప్రభుత్వ ఆసుపత్రులను పర్యటిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గిరిజనులు గిరిజనేతరులు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు లంక అబ్బులు , మట్టా శివాజీ, దర్శి సాంబశివరావు మరియు గ్రామ యువకులు, అంగన్వాడి టీచర్ పూసం రత్నవలి,



పోనెం వీరమ్మ, కారం అలివేలు, మొర్రం లక్ష్మి , మీడియం సమ్మక్క, ఏ ఎన్ ఎం పుసం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుంది

**- కమ్యూనిజం పని అయిపోయింది అనే వారికి చెంపపెట్టు శ్రీలంక ఎన్నికల ఫలితం**
**- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**
**- పోరాటాలే ఎజెండాగా అశోక్ నగర్ శాఖ మహాసభ**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్:** కమ్యూనిస్టుల పని అయిపోయిందని కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారు కూతలు కూసే మత ఛాందసవాదులకు శ్రీలంక ఎన్నికల ఫలితాలు ఒక చెంపపెట్టు లాంటిది అని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం అశోక్ నగర్ శాఖ ఏడవ మహాసభ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో ఆకలి బాధలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని సమస్యలు ఉన్నంతకాలం పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. దేశంలో రోజు, రోజుకు పెరిగిపోతున్న మతోన్మాదులకు బుద్ధి చెప్పేది ఒక కమ్యూనిస్టు పార్టీ లేనని అన్నారు. రాష్ట్రంలో కూడా పోరాటాలను ప్రారంభించే సమయం ఆసన్నమైందని ఎన్నికల అప్పుడు రేవంత్ ఇచ్చిన ఐదు గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అశోక్ నగర్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను అధ్యయనం చేసి ఈ మహాసభల వేదికలో పోరాటం రూపొందించుకోవాలని ప్రజా సమస్యలపై పోరాటాలే ఎజెండాగా మహాసభలు నిర్మించాలని మచ్చా కోరారు. శాఖ నుండి ఆల్ ఇండియా వరకు సాగే మహాసభలలో భవిష్యత్తు ఉద్యమాలకు కావలసిన పలు



తీర్మానాలను మహాసభలు ఆమోదిస్తున్నాయని ఈ మహాసభలకు ప్రజల నుండి కూడా అపూర్వ స్పందన కలుగుతుందని మచ్చ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంట్ సభ్యులు విజయం బాబురావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించగా పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, డి సీతాలక్ష్మి స్థానిక నాయకులు డి సతీష్ బాబు పుణ్యవతి తడికల కుమారి గణపతి అమ్మ, సూరమ్మ, సావిత్రమ్మ, రాణి , వెంకటేశ్వర్లు, శివకుమారి, సీతమ్మ ,రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి, కరకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ :** భద్రాచలం అభివృద్ధికి, కరకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. రామాలయం ఏరియా గంగమ్మ తల్లి సిపిఎం శాఖ ప్రథమ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం అభివృద్ధికి, గోదావరి కరకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. భద్రాచలం అభివృద్ధి పట్ల గత పాలకులు చిన్నచూపు చూశారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ,ఈ ప్రాంతం పైన పట్టున్న మంత్రి తుమ్మల ప్రత్యేక శ్రద్ధ చూపి భద్రాచలం అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజనలోను, జిల్లా విభజనలోను తీవ్రంగా నష్టపోయింది భద్రాచలం ప్రాంతమని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. భద్రాచలం కు ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో సిపిఎం ప్రజాప్రతినిధుల కృషి మరువలేనిదని భవిష్యత్తులో భద్రాచలం సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు




అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ ఎస్.డి ఫిరోజ్ పార్టీ సీనియర్ నాయకులు ధనకొండ రాఘవయ్య ఆటో యూనియన్ నాయకులు కిలారి శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, పార్టీ సభ్యులు ఆది, పోషాలు, గంగా, సుధా, భవాని, తదితరులు పాల్గొన్నారు. రామాలయం గంగానమ్మ సిపిఎం శాఖ కార్యదర్శిగా ఓలీటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# జీవధాన్ హైస్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- పాఠశాలగుర్తింపునువెంటనేరద్దు చేయాలి**
**- జమాతే ఇస్లామి హింద్ జిల్లాఅధ్యక్షుడు: మొహమ్మద్ అబ్దుల్ అజీమ్**

**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి::ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరంన్యూస్:** కామారెడ్డి జి ల్లా కేంద్రంలోని జీవధాన్ హైస్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న 11 సంవత్సరాల వి ద్యార్థినిపై పిఈటి చేసినలైంగికదాడిని కప్పి పుచ్చడానికి ప్రయత్నించిన హైస్కూల్ యా జమాన్యంపై వెంటనే చర్యలు తీసుకొని పా ఠశాలగుర్తింపును రద్దు చేయాలని జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మ ద్ అబ్దుల్ అజీమ్ డిమాండ్ చేశారు గురు వారం ఆయన మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జిల్లాఎస్పీ డిఈఓ లకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భ విష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరా వృత్తం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిందితుడిని నిర్భయ చట్టం కింద ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షపడేలా చ ర్యలు తీసుకొని బాధితురాలికి ప్రభుత్వ ప రంగా వెంటనే పది లక్షల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో ఆయనతోపాటుఎంపీజే జిల్లా అ ధ్యక్షుడు షేక్ హుస్సేన్ పట్టణ అధ్యక్షుడు జహీరుద్దీన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సజ్జాద్ అహ్మద్ డాక్టర్ ఖాలిద్ జమాత్ ఇస్లామీ హింద్ జిల్లా ఉపాధ్యక్షుడు హబీబ్ అలీ అ డ్వకేట్ తదితరులు పాల్గొన్నారు



## భద్రాచలంలో స్కానింగ్ సెంటర్లు, ప్రవేట్ ఆసుపత్రుల తనిఖీలు..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ :** పట్టణంలో ప్రవేట్ స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులను ప్రోగ్రాం అధికారి ఆర్.పి చైతన్య, డిప్యూటీ డియంహెచ్ ఓ అధ్వర్యలో స్కానింగ్ సెంటర్లు,ఆసుపత్రులను బుధవారం తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రులు అనుమతులు లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే సహించబోమన్నారు. స్కానింగ్ పరీక్షలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు.

## నూతన విద్యాధికారిని కి అభినందనలు తెలియజేసిన టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ

**భద్రద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ :** భద్రాచలం మండలం నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించబోతున్న గర్ల్స్ హై స్కూల్ భద్రాచలం ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల.రమ ని భద్రాచలం టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు ఎం. రమేష్ చంద్, మండల సహా అధ్యక్షులు ఎస్.ఆశాలత, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్ మండల కార్యదర్శి కె పుష్పలత పాఠశాల ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



## తెలుగు విశ్వ విద్యాలయంకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సరి కాదు



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ ):** తెలుగు విశ్వవిద్యాలయం కు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి పేరు ను తొలగించాలనే నిర్ణయం సరైనది కాదు అని చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నిరసన వ్యక్తం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం కు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు ను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడం ను ఆర్యవైశ్యులు తీవ్రంగా ఖండిస్తూ,చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఈరోజు మండల తహశీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో తెలుగు విశ్వవిద్యాలయం కు పొట్టి శ్రీరాములు పేరు ను మార్చి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గా మారుస్తూ తీర్మానం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందినవారు కాదని గుర్తించాలన్నారు. ఆయన దేశంలో గర్వించదగ్గ నాయకుడు అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీజీ ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కొరకు 58 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడు అయ్యాడు. అలాంటి మహా నాయకుడు పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరు పెట్టారు, కానీ ఇప్పుడు మార్చడం సరికాదన్నారు. అయితే సురవరం ప్రతాపరెడ్డి ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సరికాదన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ షెట్కార్ కు ప్రమాణ స్వీకారా నికి ఆహ్వాన పత్రాన్నిఅందజేసిన నాయకులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:** నెల 27న ఎల్లారెడ్డి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మా రెడ్డి రజిత వెంకట్ రాంరెడ్డి ప్రమాణ స్వీకా రానికి హాజరు కావాలని ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఎంపీ సురేష్ షెట్కార్ కి ఆ హ్వాన పత్రికను అందచేశారు.ఎంపీని కలి సిన వారిలో ఎల్ల రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మా ర్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాంరె డ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అరీఫ్ మాజీ జడ్పీటీసీ సామెల్ మాజీ సొసైటీ చై ర్మన్ బోండ్ల సాయిలు మాజీ సర్పంచ్ ల ఫో రమ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,గంట సాయి లు,మాజి ఎంపిటిసి శాఖవ త్అలీ బిక్క నూర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి ప ద్మారావ్ తదితరులుఉన్నారు

## 28న జాతీయ లోక్ అదాలత్

**- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది**
**- రాజీమార్గమే రాజామార్గం : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.**



**ఓదెల/ పెద్దపల్లి 25(అక్షరం న్యూస్):** రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని . లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని . రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని అన్నారు.

## స్వర్ణ పతకం సాధించిన పేరం అక్షిత



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి:** ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పెరం మధుమిత 68వ ఎస్జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫేఢరేషన్ ఇంటర్ స్కూల్ హైదరాబాద్ జిల్లా స్థాయి ఎయిర్ పిస్తోల్ టెన్ మీటర్స్ టోర్నమెంట్ సెలక్షన్ 202 4-2025 లో అండర్ 17 సం వత్సరాల బాలికల ఎయిర్ పిస్తోల్ విభా గంలో గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థా నంలో నిలిచింది కామారెడ్డి వాస్తవ్యులు పేరంస్వామి కూతురైన పేరం మధుమిత అబ్సిగూడ లోనీ శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో 10 వ తరగతి చదువుతుంది ఈ సంద ర్భంగా ఆమెతన గెలుపుకు సహకరించిన వ్యక్తిగత కోచ్ నిరంజన్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఆదివారంస్కూల్ఎ డ్యు కేషన్ డిపార్ట్మెంట్ అఫ్ తెలంగాణ ఆ ద్వర్యంలో నాంపల్లిలోని మదీనాపబ్లిక్ స్కూల్ లో ఈనెల 21 నుండి 23 తేదీ వర కు జరిగిన రైఫీల్ షూటింగ్ పోటీలు,సెలక్షన్ లో గెలుపొందిన విజేతలకు హైదరాబాద్ రై ఫీల్ షూటింగ్ ఫిజికల్ డైరెక్టర్ జోసెఫ్ మె డల్స్ ప్రశంసాపత్రాలనుఅందజేశారు ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూయువత షూటింగ్ విభాగంలో ఆసక్తి కనబరచాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని పిలుపునిచ్చారు.ఇందుకు కోచ్ తో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఎం తోఅవసరమన్నారుఈ కార్యక్రమంలో పిడి లు విజయ్ శేఖర్ అనితరెడ్డి వెంకటలక్ష్మి కోచ్ లు అక్బర్ హుస్సేన్ తదితరులు పా ల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు ఘన నివాళి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరంన్యూస్:** దేశ సేవనే జీవిత పరమా వధిగా కార్యకర్తల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహెూన్నత వ్యక్తి పండిత్ ఉపాధ్యాయ అని బిజెపి మండల అధ్యక్షు డు పెద్దెడ్ల నర్సింలు అన్నారు బుధవారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయం తి సందర్భంగాఎల్లారెడ్డి పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాద సిద్ధాంతకర్త భారతీయ జన సంఘ బిజెపి మూలపురుషుడైన ఆయన ఆలోచ నలు సిద్ధాంతాలతో ప్రతి ఒక్కరూ పార్టీ కొ రకు నిరంతరంగా పనిచేస్తామని నీతి నిజా యితీగా ప్రజాసేవ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి న రేష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడుకుచలకం టి శంకర్ ఎస్టి మోర్చా అధ్యక్షుడు రాజు ఉ పాధ్యక్షుడు సర్చంద్ శ్రీనివాస్ మధు సాయి లు శివ తదితరులు పాల్గొన్నారు

## పీఎం విశ్వకర్మ రుణాలు పూచి కర్త లేకుండా ఇవ్వాలి

**- రమణాచారి**



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** . పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఇచ్చే అ్రుణాలు లను ఎలాంటి పూసి కర్త లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఓదెల గ్రామానికి చెందిన విశ్వకర్మ బ్రాహ్మండ్లపల్లి రమణాచారి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విశ్వకర్మ కమ్యూనిటీలకు కేవలం ఏడాది కాలంలో 18 రకాల కులవృత్తులకు చెందిన లక్షల మంది విశ్వకర్మ పథకంలో చేరా ర ఆ ని లక్షలమంది నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకంలో లక్ష రూపాయలు రుణం పూచి కర్త లేకుండా ఇచ్చే రుణాలు ఓదెల తెలంగాణ గ్రామీణ బ్యాంకుల్లో లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని పూచికర్త అవసరమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎలాంటి పూచికర్త లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మధ్య దళారులతో పూచి కర్త లేకుండా రుణాలు కొంతమందికి ఇస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు కొన్ని కొన్ని బ్యాంకుల వలన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి మచ్చ తెస్తున్నారని ప్రధానమంత్రి విశ్వకర్మల పరిస్థితి అర్థం చేసుకొని వాళ్ళ అభివృద్ధి కోసం పథకాన్ని ప్రవేశపెడితే మధ్య దళారులతో ఈ పథకం తప్పుదోవ పడుతుందని నిజమైన విశ్వకర్మలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు స్పందించి నిజమైన విశ్వకర్మను గుర్తించి ఎలాంటి పూసి కర్త లేకుండా రుణాలు మంజూరు చేసి నిజమైన విశ్వకర్మలను కాపాడి వాళ్లకి న్యాయం చేయాలని కోరారు.

## స్థానిక ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం..



**శంకరపట్నం/కరీంనగర్/సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో బత్తుల భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ ఓటర్ల జాబితా పై ఈనెల 30వ తేదీ వరకు సలహాలు, సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నారని తెలిపారు. మండల పరిధిలోని బిఎల్వోలు ఓటర్ల జాబితా సవరణపై ప్రక్రియ తుది దశకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో డిటి రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ పెంచాల ప్రీతి, జూనియర్ అసిస్టెంట్ ఇలియాస్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు వెల్మ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొజ్జ చంద్రమౌళి, బిజేవైఎం ఉపాధ్యక్షుడు బొజ్జ సాయిప్రకాష్ పాల్గొన్నారు.

## ఐక్యతతో పోరాడుదాం.. అంబేద్కర్ ఆశయాలను నిలబెడుదాం

**-ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు**



**శంకరపట్నం/కరీంనగర్/సెప్టెంబర్ 25 / అక్షరం న్యూస్ :** శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులతో సలహాలు సూచనలు తీసుకున్నారు.వారం రోజుల్లో మండలంలో నూతన కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యత్వం పలువురు నాయకులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఇన్చార్జ్ సంపత్,ప్రధాన కార్యదర్శి జలపతి, జిల్లా నాయకుడు గరిగే ప్రభాకర్, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ దేవనూరి కిష్టయ్య, దేవునూరి మల్లేష్, బండారి తిరుపతి, బూర్ల వెంకటేష్, కత్తెరమళ్ళ కిరణ్, ఎలకపల్లి సుధీర్, దేవునూరి కుమారస్వామి, తాళ్ల అజయ్ లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**- పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు గమనించాలి**
**- పట్టణ ఎస్ఐలు విజయలక్ష్మి, పీ.వీ.ఎన్ రావు**








**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ :** డ్రగ్స్ నివారణపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ఏఎస్పి అంకిత్ కుమార్ సంఖ్వార్ గార్ల ఆదేశానుసారం పట్టణ యస్.ఐలు విజయలక్ష్మి , పి.వీ.ఎన్ రావుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ కొరకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ ఐ లు మాట్లాడుతూ... కొందరు యువకులు డ్రగ్స్ బారిన పడి, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని అన్నారు. వ్యసనాలకు డబ్బులు లేకపోవడంతో దొంగతనాలకు పాల్పడుతూ యువత జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జన్మనిచ్చిన తల్లిదండ్రుల కొరకు, కుటుంబం కొరకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ తమ పిల్లల ప్రవర్తనను పర్యవేక్షించాలని కోరారు. గంజాయి కి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం తెలపాలని కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు . ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కందుల ప్రసాద్, రవి,ప్రసాద్ బాబు లు కూడా పాల్గొన్నారు.

# జీవధాన్ పిఇటి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలి

**- ఎంఐఎం ఎంఎస్ పి పార్టీ నాయకుల డిమాండ్**
**- ఆర్డిఓ: మన్నే ప్రభాకర్ కు వినతిపత్రం అందజేత**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని జీవధాన్ హైస్కూల్లో చదువుకునే ఆరేళ్ల పాపపై శనివారంజరిగిన లైంగికదాడినిఖం డిస్తూ బుధవారం ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని ఆర్.డి.ఓ కార్యాలయంలో ఎంఐఎం పార్టీ ఎం.ఎస్.పీ పార్టీ ల ఆధ్వర్యంలో ఆర్ డిఓ మన్నే ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అం దజేశారు ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ అ ధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ పి ఇటి నాగరాజుని నిర్భయ చట్టం కింద కేసు నమోదుచేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షిం చాలని బాధితురాలిని న్యాయం చేయాల ని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని నష్టపరిహారం 2 5 లక్షల రూపాయలు మూడుఎకరాల భూ మితో పాటుకుటుంబంలో ఒకరిని ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనిడిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో కంతి పద్మారావు మాదిగ కా మారెడ్డి జిల్లా దళిత నాయకుడు చెర్ల సా యిలు పాల్గొన్నారు.

# ఆమరణ దీక్షతో క్షీణించిన సంజయ్ ఆరోగ్యం...

**-ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు.**



**శంకరపట్నం/కరీంనగర్/సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని కామారెడ్డిలో బహిరంగ సభలో బీసీలకు 42 శాతం వాటాను అందిస్తానని అధికారం చేపట్టి నెలలు గడుస్తున్న బీసీ డిక్లరేషన్ చేయడం లేదని ఆగస్టు 25వ తేదీన మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బిపి మండల జయంతి సందర్భంగా బీసీఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బీసీ రిజర్వేషన్ కై నిరాహార దీక్ష చేపట్టి తొమ్మిది రోజుల సమయంలో జాతీయ కాంగ్రెస్ కమిటీ స్పందించి పీసీసీ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ గౌడ్ కు అవకాశం కల్పించిందని తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో జక్కని సంజయ్ ని చేర్పించారు. బుధవారం శంకరపట్నం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జక్కన్న సంజయ్ ని పరామర్శించారు.గాజుల శీను మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కుల గణన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంజయ్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని, బీసీ కులగణన చేసి బీసీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంజయ్ కి ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. బీసీల కుల గణన చేయకుండా ప్రభుత్వం అలసత్వం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మరో అంబేద్కర్,భోగే,రాజారామ్ కుటుంబానికి అండగా ఉంటాం

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** దళిత బహుజన,ఉద్యమ నాయకులు, మంథని ప్రాంతవాసి, దళిత అనగారిన వర్గాలకు అండగా ఉండి ఎన్నో సమస్యలను పరిష్కరించిన స్వర్గీయ శ్రీ భోగే,రాజారాం కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన భోగి రాజారాం మూడో వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గడ్డం వంశీకృష్ణ హాజరై, స్వర్గీయ భోగి రాజారామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడారు, దళిత అణగారిన బహుజన వర్గాలకు అండగా నిలిచిన భోగే రాజారాం అనారోగ్యంతో మృత్యువాత పాడడం బాధాకరమన్నారు, ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భోగే రాజారాం సతీమణి భోగే సంధ్య కి హామీ ఇచ్చారు, మంతిని పట్టణంలో భోగే, రాజారాం కు సంబంధించిన భూమి విషయంలో అంబేద్కర్ సంఘం నాయకులు, నక్క రవి భూమి విషయంలో కూడా మంత్రి దుదిల్ల, శ్రీధర్ బాబు తో, మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు, భోగి రాజారామ్ ఆత్మీయులు, నక్క రవి ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్వర్గీయ శ్రీ, భోగి రాజారాం సతీమణి శ్రీమతి భోగే సంధ్య ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ , మామిడిపల్లి బాపయ్య , రిటైర్డ్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్, బూడిద రాజయ్య , సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, సభ్యులు బొంకూరి,మధు, మంథని మాజీ ఎంపీపీ , కొండ శంకర్ గారు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి రాజారత్నం బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజారాం గారి ఆత్మీయులు, తగరం శంకర్ లాల్, శృగిరి కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, నక్క శంకర్ , పొనగాటి రాజనర్సు గారు, నాస్తిక సమాజం నాయకులు జూల మోహన్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కవి రచయిత, ఆరు భూమయ్య , నరసాపురం రవీందర్ , బాలయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# విద్యతో పాటు వివిధ కళల్లో నైపుణ్యం కలిగి ఉండాలి: ఎంఈఓ



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** ఓదెల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో బుధవారం మండల స్థాయి కలోత్సవ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూతనంగా వచ్చిన మండల విద్యాశాఖ అధికారి వై రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శాలువతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన మండల స్థాయిలో కలోత్సవ పోటీలు నిర్వహించారు పోటీలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ జానపద కళారూపాలు పౌరాణిక కార్యక్రమాలు నిర్వహించారు . కలోత్సవాలు విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు విజేతలుగా ఓదెల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు జానపద నృత్యంలో ప్రథమ బహుమతి పొందారు అదేవిధంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు డ్రామా అంశంలో బహుమతి గెలుపొందారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాల్లో కళా నైపుణ్యం కూడా అవసరమని వాటితో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి విద్యలో కానీ వివిధ కళారంగాల్లో గాని నైపుణ్యం ఎంతో అవసరం అని పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లల ఒక కలను గుర్తించి ప్రోత్సహించడం అవసరమని అన్నారు ప్రతి విద్యార్థి కృత నిశ్చయంతో ముందుకు వెళ్లి తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఈ కార్యక్రమంలో పిల్లలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యరమల వెంకటేశ్వరరెడ్డి మృతికి మంత్రి తుమ్మల నివాళి







**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యరమల వెంకటేశ్వర రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. తెలుసుకున్న, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, తంబూరి దయాకర్ రెడ్డి, తూళ్ళూరి బ్రహ్మయ్య వారు బుధవారం ఆ గ్రామంలో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు , జక్కంపూడి కిషోర్, సామినేని రామ అప్పారావు, వైరా మాజీ మార్కెట్ చైర్మన్ దూండేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎర్రి నరసింహారావు, డాక్టర్ రామకృష్ణ,, తాతా భాస్కరరావు, మూకర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



సత్యనారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, ప్రభాకర్ చౌదరి,జక్కంపూడి రమేష్ ,రావూరి రవి ప్రసాద్ ,గోపయ్య గౌడ్, బిగ్ నాగులు మేరా, నాయకులు ఎల్లంకి వెంకటయ్య, , మండలం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609